**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న

ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 44 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-


# సర్వేపల్లి స్ఫూర్తితో..

# విద్యారంగం అభివృద్ధిపై సర్కార్ దృష్టి



- నియామకాలు- పదోన్నతులతో గురువులకు పెద్దపీట
- పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు ప్రత్యేక దృష్టి
- ఆ శాఖకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న సీఎం రేవంత్ రెడ్డి







తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్
నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**హైదరాబాద్** - ప్రజా స్వేచ్ఛ

తరగతి గదిలో దేశ భవిష్యత్ రూపుదిద్దుకుంటుందని విద్యావేత్త కొఠారి వ్యాఖ్యానించారు. అలాంటి తరగతి గదిని సజీవంగా ఉంచేది దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అలాంటి ఉపాధ్యాయులకు తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం సముచిత గౌరవం ఇస్తోంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతోందని సీఎంవో ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్రపతిగా.. ఉప రాష్ట్రపతిగా సేవలందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ తనను తాను ఉపాధ్యాయునిగా చెప్పుకోవడానికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారంటే ఉపాధ్యాయులకు ఉన్న గౌరవం ఎంత విలువైనదో అర్థం చేసుకోవచ్చు.. అందుకే డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతిని గురు పూజోత్సవంగా మనం జరుపుకుంటున్నాం. గురు పూజోత్సవం సందర్భంగా విద్యా వ్యవస్థకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం పట్టం కడుతున్న తీరుని ఆ ప్రకటనలో విశ్లేషించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలంటే పాఠశాలల్లో తగిన సంఖ్యలో ఉపాధ్యాయులు, కళాశాల్లలో లెక్చరర్లు ఉండాలి. ఈ అవసరాన్ని గుర్తించిన ప్రభుత్వం ఉపాధ్యాయుల నియామకానికి ప్రాధాన్యం ఇచ్చారు. ఫలితంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోపే 10, 006 మంది ఉపాధ్యాయులను, జూనియర్ కళాశాలల్లో 1,265 మంది జూనియర్ లెక్చరర్లు, 64 మంది జూనియర్ అసిస్టెంట్లు, 30 మంది లైబ్రేరియన్ల నియామకాన్ని చేపట్టింది. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న 19,717 మంది ఉపాధ్యాయులకు 2024లో రాష్ట్ర ప్రభుత్వం ప్రమోషన్లు ఇచ్చింది. 2024-25 విద్యా సంవత్సరంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా 46,555 మంది ఉపాధ్యాయుల బదిలీలను ప్రభుత్వం పూర్తి చేసింది. 2025 ఆగస్టులో 4,454 మంది ఉపాధ్యాయులకు ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ల నుంచి స్కూల్ అసిస్టెంట్లు, గ్రేడ్-2 హెడ్‌మాస్టర్లుగా ప్రమోషన్లు కల్పించింది. 55 మంది జూనియర్ లెక్చరర్లకు ప్రిన్సిపాళ్లుగా, 22 మంది జూనియర్ లెక్చరర్లకు డిగ్రీ లెక్చరర్లుగా ప్రమోషన్లు కల్పించింది. ప్రమోషన్లు, బదిలీలతో ఉపాధ్యాయులు రెట్టించిన ఉత్సాహంతో బోధన చేస్తున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోంది. నాణ్యమైన బోధనకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా 1,13,942 ఉపాధ్యాయులు, 5,605 రిసోర్స్ పర్సన్లకు వేసవి సెలవుల్లో శిక్షణ తరగతులను ప్రభుత్వం నిర్వహిం చింది. ఉపాధ్యాయుల నియామకం, హేతుబద్ధమైన బదిలీల విధానంతో ఈ ఏడాది 41 నూతన పాఠశాలలను ప్రారంభించింది. ఈ పాఠశాలల్లో 1565 మంది విద్యార్థులు చేరారు. ఉపాధ్యా యుల నియామకానికి సంబంధించిన డీఎస్సీ రాయాలంటే తొలుత ఉపాధ్యాయ అర్హత పరీక్షలో (టెట్) అర్హత సాధించాల్సి ఉంటుంది. ఉమ్మడి రాష్ట్రంలో 2011 నుంచి 2014 వరకు నాలుగుసార్లు టెట్ నిర్వహించగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో కేవలం నాలుగు సార్లు మాత్రమే టెట్ నిర్వహించింది. 2018 నుంచి 2021వరకు వరుసగా నాలుగేళ్లు టెట్ ను గత ప్రభుత్వం నిర్వహించలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలైంది. ఆ సమయంలో టెట్ విషయంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లడంతో వెంటనే టెట్ నిర్వహించాలని ఆదేశించారు. 2024 మే, జూన్ నెలల్లో టెట్ నిర్వహించగా రెండు పేపర్లకు కలిపి 2,36,487 మంది రాశారు. 2024 డిసెంబరు, 2025 జూన్ నెలలోనూ టెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. ఇది ఉపాధ్యాయ బోధన విద్య పూర్తి చేసిన వారికి ఎంతో ఊరట కలిగించే అంశం.

**నాణ్యమైన బోధన**

పాఠశాలల్లో నాణ్యమైన బోధన అందడంతో వసతులు మెరుగుపర్చేందుకు ప్రభుత్వం అధిక నిధులను కేటాయించింది. 2023-24 బడ్జెట్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా రంగానికి రూ.19,093 కోట్లు కేటాయిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం 2024-25 బడ్జెట్‌లో గత బడ్జెట్ కన్నా రూ.2 వేల కోట్లు అధికంగా రూ.21,292 కోట్లు కేటాయించింది. 2025-26 బడ్జెట్‌లో విద్యా శాఖకు రూ.23,108 కోట్లు కేటాయించింది. మొత్తం బడ్జెట్‌లో ఇది సుమారు 8 శాతం.

## అమ్మ ఆదర్శ కమిటీలు

పాఠశాలల్లో పని చేసే విద్యార్థుల తల్లులతో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేశారు. ఆ కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలల్లో తలుపులు, కిటికీలు, ఫ్యాన్లు, ఎలక్ట్రిక్ స్విచ్‌లు, బ్లాక్ బోర్డుల ఏర్పాటు, మరుగుదొడ్లతోపాటు ఇతర మరమ్మతులు, గదులకు రంగులు వేయడం వంటి పనులను ఎండా కాలం సెలవుల్లోనే పూర్తి చేశారు. ఇందుకు రూ.676 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసింది.

**పుస్తకాల పంపిణీ**

గతంలో ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా బోధనకు సిద్ధమైనా, విద్యార్థుల దగ్గర పాఠ్య పుస్తకాలు ఉండేవి కావు.. కానీ 2024-25 విద్యా సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు తెరిచిన రోజే పాఠ్య పుస్తకాల పంపిణీ ప్రారంభించింది. వీటితోపాటు యూనిఫాంల పంపిణీని పాఠశాలలు తెరిచిన నెల రోజుల్లేనే పూర్తి చేసింది. దాంతో రాష్ట్రంలో విద్యా రంగం గాడిన పడింది. పదో తరగతి పరీక్షల్లోనూ మెరుగైన ఫలితాలు వచ్చాయి. 2025-26 విద్యా సంవత్సరంలోనూ పాఠ్య పుస్తకాలు, యూనిఫాంల పంపిణీ సకాలంలో పూర్తయింది.

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 44 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-



## ట్రేడ్ టారిఫ్స్ తీరు దారుణం

- కాలం చెల్లిన వలసవాద విధానాలని విమర్శలు
- అమెరికా సుంకాలపై పుతిన్ అసహనం

బీజింగ్,

భారత్, చైనాలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అండగా నిలిచారు. అమెరికా విధిస్తున్న సుంకాలను పరోక్షంగా వ్యతిరేకించారు. ఇరు దేశాలపై అమెరికా అవలంబీస్తున్న ట్రేడ్ టారిఫ్స్ ను పుతిన్ తీవ్రంగా ఖండించారు. ఇటువంటి చర్యలు కాలం చెల్లిన వలసవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆయన అన్నారు. చైనాలో తన నాలుగు రోజుల పర్యటన తర్వాత పుతిన్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దాదాపు 1.5 బిలియన్ల జనాభా కలిగిన భారతదేశం, శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన చైనా వంటి దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు సరికాదని పుతిన్ అభిప్రాయపడ్డారు. ఇలాంటి చర్యలు.. దీర్ఘకాలంగా ఉన్న ఆయా దేశాల సార్వభౌమాధికారంపై దాడులుగా భావించే అవకాశం కల్పిస్తున్నాయని తెలిపారు. వలస రాజ్యాల యుగం ముగిసిందన్న పుతిన్.. భాగస్వాములతో జాగ్రత్తగా

-మిగతా 3 లో




## ఓటరు కార్డులు ఒకటికి మించి ఉంటే నేరం

- అలాంటి వాటిని వెంటనే సరెండర్ చేయాలి
- లేకుంటే చర్యలు తప్పవన్న ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ, -

ఓటరు కార్డులకు సంబంధించి ఎన్నికల సంఘానికి ఇటీవల ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఒకటికి మించి ఓటరు కార్డులు కలిగి ఉండటం నేరమని ఎన్నికల సంఘం పేర్కొంది. ఒకవేళ రెండు, అంతకన్నా ఎక్కువ ఉన్నట్లయితే ఒకదాన్ని మాత్రమే పెట్టుకొని, అదనపు కార్డులను సరెండర్ చేయాలని స్పష్టం చేసింది. అలా చేయకపోవడం తీవ్రంగా పరిగణిస్తామని అన్నారు. రెండు ఓటరు కార్డులను కలిగి ఉండటం ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950 ప్రకారం నేరం. సెక్షన్ 31 కింద వారికి గరిష్ఠంగా ఏడాది శిక్ష లేదా జరిమానా లేదా రెండూ ఉండొచ్చు. ఒకవేళ ఎవరి వద్దనైనా రెండు, అంతకంటే ఎక్కువ కార్డులు ఉంటే ఒకటి మాత్రమే తమ వద్ద ఉంచుకోవాలని ఈసీ అధికారులు వెల్లడించారు. ఓటరు జాబితాలో రెండు చోట్ల ఓటరుగా ఉన్నట్లయితే.. ఒకచోట తమ పేరును తొలగించాలని కోరుతూ ఫారం-7 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

-మిగతా 3 లో



## చెట్లను నరికివేయడమే ఆకస్మిక వరదలు

**చెట్లను విస్తృతంగా నరికివేయడం వల్లే ఇదంతా**

- కేంద్ర ప్రభుత్వంతో పాటు సంబంధిత రాష్ట్రలు సమాధానం ఇవ్వాలి
- పర్యావరణ క్షీణతపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం సుప్రీంకోర్టు విచారణ

హైదరాబాద్:-- ప్రజా స్వేచ్ఛ

ఉత్తరభారత్ ఆకస్మికంగా సంభవించిన వరదలకు..అక్రమంగా చెట్లను నరికివేయడమే కారణమని సుప్రీంకోర్టు పేర్కొంది.కొండ ప్రాంతాల్లో పర్యావరణ క్షీణతపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ కె వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఉత్తరభారతంలో నమోదవుతున్న వరస విపత్తులపై ఆందోళన వ్యక్తం చేసింది. విచారణ సందర్భంగా భారత ప్రధాన న్యాయమూర్తి (CJI) BR గవాయ్ ఇలా వ్యాఖ్యానించారు. 'ఉత్తరాఖండ్,

-మిగతా 3 లో



## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండాలి**

- కామారెడ్డి వరదల్లో అధికారుల కృషి ప్రశంసనీయం
- నష్టానికి సంబంధించి నివేదికలు సిద్ధంచేయాలి
- కేంద్రం నుంచి సాయం అందేలా చూడాలి
- యూరియా కోసం పడిగాపులు పడకుండా చూడండి
- కామారెడ్డిలో అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష

కామారెడ్డి- ప్రజా స్వేచ్ఛ

వరదలు, విపత్తుల సమయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇటీవల కురిసిన వర్షం, వరదలతో కామారెడ్డి జిల్లాకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. పంటలకు, ఆస్తులకు తీవ్ర నష్టం చేకూరిందన్నారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి కామారెడ్డి వణికిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించడంతో పాటు వరద బాధితులను సీఎం రేవంత్ పరామర్శించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి.. పంట, ఆస్తి నష్టం వివరాలు అడిగి

-మిగతా 3 లో

## గణేశ్ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

- అమిత్ షా రాకతో భద్రత మరింత కట్టుదిట్టం
- 6న ఉదయమే ఖైరతాబాద్ గణేశుడి తరలింపు



హైదరాబాద్, -- ప్రజా స్వేచ్ఛ

గణేశ్ మహానిమజ్జనానికి కేంద్రహోంమంత్రి అమిత్ షా రానుండడం తో ఈ యేడు ప్రత్యేకతను సంతరించుకోనుంది. దీనికితోడు పోలీసులు కూడా మరింత అప్రమత్తంగా ఉండాల్సి ఉంది. తొలుత ఖైరతాబాద్ వినాయకుడిని ఉదయమే ట్రాలీ ఎక్కించి సాగనంపుతారు. శనివారం దర్శనాలకు అనుమతి లేదు. శనివారం జరిగే మహానిమజ్జనం ప్రశాంతంగా, ఇబ్బందులు లేకుండా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఇప్పటికే తెలిపారు. నిమజ్జన శోభాయాత్ర జరిగే మార్గాన్ని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రాచకొండ కమిషనర్

-మిగతా 3 లో



## వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

- తక్షనమే సాయం అందించి రాష్ట్రాన్ని ఆదుకోండి
- దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం వాటిల్లింది
- కేంద్రహోంమంత్రి అమిత్ షా,నిర్మలా సీతారామన్‌లకు వినతి
- తక్షణ సాయం అందించాలని కోరిన మంత్రులు భట్టి, తుమ్మల

న్యూఢిల్లీ, -- ప్రజా స్వేచ్ఛ

ఇటీవలి వర్షాలు వరదలను జాతీయ విప్తతుగా గుర్తించి తగన సాయాన్ని అందించాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ మేరకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, నిర్మాలా సీతరామన్‌లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురిసిన వర్షాలు, పంట నష్టం గురించి అమిత్ షాకు వీరు వివరించారు. ఆగస్టు 25-28 మద్య కురిసిన వర్షాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణ, అత్యవసర మరమ్మతులకు నిధులు

-మిగతా 3 లో

## జీఎస్టీ సంస్కరణలతో దేశ ప్రజలకు దీపావళి గిఫ్ట్

**అందుకే జిఎస్టీ సంస్కరణలకు శ్రీకారం**

- తదుపరి తరం సంస్కరణలు అవసరం
- హెయిర్ పిన్స్ కూడా తెప్పించుకోవడం మానాలి
- లక్షకోట్ల వంటనూనెలను దిగుమతి చేసుకుంటున్నాం
- గతంలో చాక్లెట్లపై 21శాతం పన్నులు వేశారు
- ఇవన్నీ తగ్గించుకోగిలిగితేనే స్వావలంబన సాధ్యం
- జాతీయ అవార్డు గ్రహీత టీచర్లతో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ, - ప్రజా స్వేచ్ఛ

కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ సంస్కరణలతో దేశ ప్రజలకు దీపావళి గిఫ్ట్ ఇచ్చామన్నారు. దీంతో దీపావళికి ముందే దేశ ప్రజల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. దీపావళి, చత్ పూజకు ముందే దేశ ప్రజలకు డబుల్ దమాకా ఇస్తామని ఆగస్ట్ 15 సందర్భంగా ఎర్రకోట నుంచి హామీ ఇచ్చాను.. మాట ఇచ్చినట్లుగానే దీపావళికి ముందే ప్రజలకు గిఫ్ట్ ఇచ్చానన్నారు. వస్తు-సేవల పన్ను రేట్లలో సంస్కరణలపై ప్రధాని మోదీ స్పందించారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించామని, ఇందుకు అనుగుణంగానే తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. దీపావళి,

-మిగతా 3 లో

## నేడు రేషన్ దుకాణాలు బంద్

- రాష్ట్రవ్యాప్త బంద్‌కు డీలర్ల పిలుపు



హైదరాబాద్,

తెలంగాణలో రేషన్ దుకాణాలు మూతపడనున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపిస్తూ రేషన్ డీలర్లు శుక్రవారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాలు మూత పడనున్నాయి. ఎన్నికలకు ముందు తమకు నెలకు రూ. 5 వేల గౌరవ వేతనం ఇస్తామని, కమిషన్ పెంచుతామని ప్రభుత్వం

-మిగతా 3 లో

## సింగరేణికి ఫైవ్ స్టార్ రేటింగ్




- ముంబైలో కిషన్ రెడ్డి చేతులమీదుగా అవార్డు

హైదరాబాద్

ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్న కంపెనీగా ఉన్న సింగరేణి గత ఆర్థిక సంవత్సరానికి జాతీయ స్థాయిలో 4 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్‌ను కైవసం చేసుకుంది. దీనికి సంబంధించిన కార్యక్రమం గురువారం ముంబయిలో వైభవంగా జరిగింది. కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సీఎండీ బలరామ్ ఫైవ్‌స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్నారు. ప్రతిష్ఠాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు పొందిన గనులలో రామగుండం-3 ఏరియాకి చెందిన ఆర్.జి.ఓ.సి-1

-మిగతా 3 లో

## కవిత తనకు తానే గొయ్యి తవ్వుకున్నారు

- బీఆర్ఎస్‌కు సంపద లాంటి వ్యక్తి హరీష్ రావు..
- నాడు హరీష్ రావు పనితీరును పొగిడిన వారే నేడు ఆరోపణలు చేస్తున్నారు.
- ఆయనను బలహీనపరిచేలా వ్యాఖ్యలు చేస్తే తెలంగాణకు నష్టం కాదా..?
- మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి




మెదక్

ఎమ్మెల్సీ కవిత విషయంలో పార్టీ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేసి కవిత తనకు తానే గొయ్యి తవ్వుకున్నారు అని పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు.గత రెండు, మూడు రోజులుగా కవిత మాట్లాడుతున్న మాటలు చూస్తున్నాం. పార్టీ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కవిత తన తీరుతో పార్టీ కి ఎంతో నష్టం చేశారు. బీఆర్ఎస్‌కు సంపద లాంటి వ్యక్తి హరీష్ రావు.. ఆయనను బలహీనపరిచేలా వ్యాఖ్యలు చేస్తే తెలంగాణకు నష్టం కాదా..? అని ఆమె ప్రశ్నించారు. కార్యకర్తగా, నేతగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా అందరికీ అందుబాటులో ఉండి పనులు చేసిన వ్యక్తి హరీష్ రావు. నాడు హరీష్ రావు పనితీరును పొగిడిన వారే నేడు ఆరోపణలు చేస్తున్నారు. వారికి ఎలా మనసు ఒప్పుతుందో అర్థం కావడం లేదు. ఈటెల రాజేందర్ పార్టీ నుండి వెళ్లిపోవడంలో హరీష్ రావు పాత్ర లేదు. కాళేశ్వరం ఎత్తిపోతల మీద శాసనసభలో హరీష్ రావు కాంగ్రెస్ డొల్లతనాన్ని ఎండగట్టారు. కవిత హరీష్ రావును టార్గెట్ చేసి మాట్లాడడం

-మిగతా 3 లో


# దేశంలో రోబో న్యాయమూర్తులు!

**కేంద్ర ప్రభుత్వం యోచన!**



**న్యూఢిల్లీ- - ప్రజా స్వేచ్ఛ**
ప్రపంచం మొత్తం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) చుట్టూ తిరుగుతుండటంతో ఇప్పుడు దీనిని న్యాయరంగం కూడా అందిపుచ్చుకుంటున్నది. త్వరగా తీర్పులు ఇచ్చేందుకు, చిన్నచిన్న నేరాలకు సంబంధించిన కేసులు, భూ వివాదాలు పరిష్కరించేందుకు న్యాయ వ్యవస్థలో తొలిసారి కృత్రిమ మేధస్సు (ఏఐ)ని ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నది. ఈ రోబో న్యాయమూర్తుల ఆలోచన దేశ న్యాయ వ్యవస్థ స్వరూపాన్నే మార్చివేసే అవకాశం ఉంది.ఈ వినూత్న కార్యక్రమం కింద జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తులకు ఏఐ సాయంతో తీర్పులు ఇవ్వడంపై శిక్షణ ప్రారంభించారు. విదేశాల్లో ఈ వ్యవస్థ ఎలా విజయవంతమైందో తెలుసుకునేందుకు వారిని అక్కడికి పంపిస్తున్నారు. అయితే, రోబో న్యాయమూర్తులు అంటే కోర్టు బెంచీలపై కూర్చునే రోబోలు కాదు, ఇది ఒక భావన మాత్రమే. కేసు నేపథ్య వివరాలు, మునుపటి తీర్పులను క్రోడీకరించి న్యాయమూర్తులకు వేగంగా తీర్పులు ఇవ్వడంలో సహాయపడేందుకు ఏఐను ఉపయోగించ డం.ఈ విధానం చిన్నచిన్న నేరా లు, ట్రాఫిక్, భూ వివాదాలు వం టి కేసులకు మాత్రమే వర్తిస్తుంది.


## యూఏఈలో.. రూ.35 కోట్ల లాటరీ గెలుచుకున్న భారతీయుడు



**అబుదాబి - ప్రజా స్వేచ్ఛ**
యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో నివసిస్తున్న భారతీయుడు జాక్‌పాట్ కొట్టాడు. ఆ దేశ లాటరీలో సుమారు రూ.35 కోట్లు గెలుచుకున్నాడు. స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత తన కుటుంబంతో గడుపుతాని అతడు చెప్పాడు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన 30 ఏళ్ల సందీప్ కుమార్ మూడేళ్ల కిందట యూఏఈకి వెళ్లాడు. దుబాయ్ డ్రైడాక్స్‌లో టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు.కాగా, ఆగస్ట్ 19న సందీప్ తన బృందంతో కలిసి లాటరీ టికెట్ నంబర్ 200669ను కొనుగోలు చేశాడు. మూడు నెలల నుంచి క్రమంగా లాటరీ టికెట్లు కొంటున్నాడు. సెప్టెంబర్ 3న జరిగిన అబుదాబి బిగ్ టికెట్ సిరీస్ 278 డ్రాలో 15 మిలియన్ల యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దిర్హం (సుమారు రూ.35 కోట్లు) గ్రాండ్ ప్రైజ్‌ను గెలుచుకున్నాడు. మరోవైపు బిగ్ టికెట్ నిర్వహకుల నుంచి ఈ ఫోన్ కాల్ అందుకున్న సందీప్ కుమార్ ఆనందంతో ఉప్పొంగిపోయాడు. భారత్‌లో ఉన్న తన కుటుంబాన్ని పోషించడానికి, ముఖ్యంగా తన తండ్రి ఆరోగ్యం కోసం ఈ డబ్బు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపాడు. భారత్‌కు తిరిగి వచ్చిన తర్వాత సొంత వ్యాపారం ప్రారంభిస్తానని చెప్పాడు. తన జీవితంలో మొదటిసారి చాలా ఆనందంగా ఉందని గల్ఫ్ న్యూస్‌తో సందీప్ అన్నాడు. బిగ్ టికెట్‌కు కృతజ్ఞతలు తెలిపాడు. తన మాదిరిగా అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న వారికి ఒక సందేశాన్ని ఇచ్చాడు. 'మీరు ప్రయత్నిస్తే, మీరు కూడా గెలుస్తారు' అని చెప్పాడు.

## ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎక్స్ ఖాతాలపై నిషేధం

**ఖాట్మాండు - ప్రజా స్వేచ్ఛ**
ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ సహా 23 సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌లపై నేపాల్ ప్రభుత్వం నిషేధం విధించింది. రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన నిబంధనలను పాటించేందుకు




అవసరమైన గడువును ఆయా సోషల్‌మీడియా సంస్థలు చేరుకోలేకపోయాయని కె.పి.శర్మ ఓలి ప్రభుత్వం తెలిపింది.రిజిస్టర్ కాని అన్ని సోషల్‌మీడియా సైట్‌లను ఇన్‌యాక్టివేట్ చేయాలని నేపాల్ టెలి కమ్యూనికేషన్ అథారిటీని ఆదేశించినట్లు సమాచార సాంకేతిక శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌ల నమోదు కోసం ఏడురోజుల గడువును విధిస్తున్నట్లు ఆగస్ట్ 28న నేపాల్ ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఏడురోజుల గడువు బుధవారంతో ముగిసింది. సోషల్‌మీడియా కంపెనీలు తమను సంప్రదిస్తాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసిందని మంత్రిత్వ శాఖ ప్రతినిధి గజేంద్రఠాకూర్ పేర్కొన్నారు. ఎవరూ సంప్రదించకపోవడంతో గురువారం మంత్రిత్వ శాఖలో జరిగిన సమావేశంలో నిషేధం విధించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అయితే ఈ నిషేధంపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

# డేంజర్ మార్క్‌ను దాటిన యమునా నది

- నీట మునిగిన రిలీఫ్ క్యాంప్స్
- ఎడతెరపివ్వని భారీ వర్షాలకు దేశ రాజధాని అస్తవ్యస్తం
- ఢిల్లీ ఎన్‌సీఆర్ అతలాకుతలం



**న్యూఢిల్లీ: - ప్రజా స్వేచ్ఛ**
ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు దేశ రాజధానిప్రాంతం ఢిల్లీ-ఎన్‌సీఆర్ అతలాకుతలమవుతున్నది. కుండపోత వర్షాలకు జనజీవనం స్తంభించి పోయింది. వర్షాల కారణంగా యమునా నది ఉప్పొంగింది. డేంజ్‌మార్క్‌ను దాటి ప్రవహిస్తోంది. దీంతో ఢిల్లీని వరద ముంచెత్తింది. నిరాశ్రయుల కోసం ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలు కూడా నీటమునిగాయి అధికారిక సమాచారం ప్రకారం.. ఢిల్లీలోని ఓల్డ్ రైల్వే బ్రిడ్జి వద్ద యమునా నది నీటి మట్టం గురువారం ఉదయం 7 గంటలకు 207.48 మీటర్లుగా ఉంది. అదే ఉదయం 5 గంటల సమయంలో 207.47 మీటర్లుగా ఉంది. తెల్లవారుజామున 2 గంటల నుంచి 5 గంటల మధ్య నదిలో నీటి మట్టం 207.47 మీటర్ల వద్ద స్థిరంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. 5 గంటల తర్వాత వరద ప్రవాహం పెరుగుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అలీపుర్ ప్రాంతంలో రోడ్డు పైనే లోతుగా గొయ్యి ఏర్పడింది. సివిల్ లైన్స్ ప్రాంతంలో భారీగా వరద నిలిచింది. దీంతో కార్లు నీట మునిగాయి. బేలా రోడ్‌లోని భవనాల్లోకి వరద నీరు ప్రవేశించింది. కాశ్మీర్ గేట్ పరిసరాల్లోనూ వర్షం నీరు నిలిచిపోయింది. ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో యమునా నది పొంగిపొర్లుతోంది. రోడ్లపైకి నీరు చేరడంతో ట్రాఫిక్ నెమ్మదిగా ముందుకు కదులుతున్నట్టు అధికారులు తెలిపారు.

**విమానప్రయాణాలపై ప్రభావం**
భారీ వర్షాల తాకిడితో ఢిల్లీ విమానాశ్రయంలో వందలాది విమానాలపై ప్రభావం పడింది. దాదాపు 340కిపైగా విమాన రాకపోకలు ఆలస్యమయ్యాయి. ఎయిర్‌పోర్టుకు సమీపంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడటంతో, వేలాది వాహనాలు రోడ్లపైనే నిలిచిపోయాయి. మరోవైపు భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు ఢిల్లీక వరద హెచ్చరికలు చేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

# భారత్ దాడిలో దెబ్బతిన్న నూర్‌ఖాన్‌బేస్‌లో పునర్నిర్మాణ పనులు చేపడుతున్న పాక్

**న్యూఢిల్లీ: - ప్రజా స్వేచ్ఛ**
హల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్ పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో పాక్‌కు చావు దెబ్బ తగిలింది. దాయాదికి చెందిన కీలక ఎయిర్‌బేస్‌లు ధ్వంసమయ్యాయి. ఆపరేషన్ సిందూర్ లో దెబ్బతిన్న ఆ ఎయిర్‌బేస్‌లను పాక్ ఇప్పుడు పునర్నిర్మిస్తోంది.ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత సైన్యం జరిపిన దాడుల్లో ధ్వంసమైన నూర్‌ఖాన్ ఎయిర్ బేస్ లో దాయాది పునర్నిర్మాణ పనులు చేపడుతోంది. ఇందుకు సంబంధించిన శాటిలైట్ చిత్రాలు బయటకు వచ్చాయి. పాక్ సైన్యం హెడ్‌క్వార్టర్స్ ఉన్న రావల్పిండిలో ఈ ఎయిర్‌బేస్ ఉంది. అంతేకాదు దేశ రాజధాని ఇస్లామాబాద్‌కు కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అందుకే ఈ ఎయిర్‌బేస్ రాజకీయంగా, సైనిక పరంగా ఎంతో సున్నితమైందిగా చెప్తారు. అన్ని ఎయిర్‌ఫోర్స్




ఆపరేషన్లకు ఈ వైమానిక స్థావరమే అడ్డా. ప్రధాని సహా వీఐపీల ప్రైవేట్ జెట్లు ఇక్కడి నుంచే ప్రయాణిస్తాయి. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా మే 7వ తేదీన మెరుపు దాడులు చేసింది. భారత్ దాడిలో ఉగ్రస్థావరాలు నేలమట్టమయ్యాయి. ఎప్పటినుంచో ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్.. ఈ చర్యతో రగిలిపోయింది. భారత్‌ను దొంగదెబ్బ తీయడానికి సరిహద్దు ప్రాంతాలపై కాల్పులు, దాడులకు తెగబడింది. బారాముల్లా నుంచి భుజ్ వరకు 26 ప్రాంతాల్లోని సైనిక స్థావరాలు, జనావాసాలపై వరుసగా డ్రోన్ దాడులకు పాల్పడింది. సరిహద్దుల్లో శతఘ్నులతో విరుచుకుపడింది. దీంతో పాక్ దాడులను తిప్పికొట్టిన భారత త్రివిధ దళాలు.. దాయాది దేశంలోని పలు వైమానిక, సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులను ప్రారంభించాయి. ఈ దాడుల్లో ఇస్లామాబాద్, రావల్పిండి, కరాచీతో పాటు దక్షిణ పంజాబ్, లాహోర్, సియాల్‌కోట్‌కు సమీపంలోని దాదాపు ఎనిమిది పాక్ ఎయిర్‌బేస్‌లు దెబ్బతిన్నాయి.

## ట్రంప్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ:

**హార్వర్డ్‌కు నిధులు విడుదల చేయాలని ఫెడరల్ కోర్టు ఆదేశం**



**న్యూఢిల్లీ- ప్రజా స్వేచ్ఛ**
హార్వర్డ్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన $2.6 బిలియన్ల నిధులను నిలిపివేస్తూ ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఫెడరల్ కోర్టు రద్దు చేసింది. ఈ చర్య రాజకీయ ప్రతీకారం అని కోర్టు పేర్కొంది. యూనివర్సిటీలో యూదులపై వ్యతిరేకతను కవచంగా వాడుకున్నారని తెలిపింది. ఈ తీర్పుతో నిలిచిపోయిన వందలాది పరిశోధన ప్రాజెక్టులకు మళ్లీ ఊపిరి పోనుంది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి హార్వర్డ్‌లో కొత్త విదేశీ విద్యార్థుల ప్రవేశాలపై నిషేధం విధించాలని ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కూడా వివాదాస్పదంగా మారింది.

## బెంగాలీలపై దాడులు. ఒక్క బీజేపీ ఎమ్మెల్యే గెలువడు:

**కోల్‌కతా- - ప్రజా స్వేచ్ఛ**
బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బెంగాలీ ప్రజలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బీజేపీకి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ, బెంగాలీ భాష మాట్లాడే ప్రజలపై జరుగుతున్న దాడులను ఖండించారు. "బెంగాలీ ప్రజలపై



భాషాపరమైన ఉగ్రవాదాన్ని ప్రయోగిస్తున్న ఏ పార్టీ కూడా బెంగాల్‌ను గెలవలేదు. త్వరలోనే పశ్చిమ బెంగాల్‌లో బీజేపీకి ఒక్క ఎమ్మెల్యే కూడా లేకుండా పోతుంది. ప్రజలే వారికి సరైన గుణపాఠం చెబుతారు," అని మమత ధ్వజమెత్తారు. బెంగాలీ ప్రజలపై దేశవ్యాప్తంగా జరుగుతున్న సంఘటనలను ఖండిస్తూ తృణమూల్ కాంగ్రెస్ అసెంబ్లీలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. బీజేపీని ఓట్ల దొంగల పార్టీగా ఆమె అభివర్ణించారు.

## మరోసారి బద్దలైన కిలోవేయ అగ్నిపర్వతం..

**100 మీటర్ల మేర ఎగసిపడుతున్న లావా**

**న్యూఢిల్లీ - ప్రజా స్వేచ్ఛ**
అమెరికాలోని ద్వీప రాష్ట్రం హవాయి లో అగ్నిపర్వతం బద్ధలైంది. హవాయి ద్వీపంలో అత్యంత క్రియాశీల అగ్నిపర్వతాల్లో ఒకటైన 'కిలోవేయ' మరోసారి విస్ఫోటనం చెందింది. దాని నుంచి పెద్ద ఎత్తున లావా ఉబికి



వస్తోంది. సుమారు 100 మీటర్ల ఎత్తు వరకూ లావా ఎగసిపడుతోంది. ఇందుకు సంబంధించిన వీడియోని యూఎస్ జియోలాజికల్ సర్వే సోషల్ మీడియాలో పోస్టు చేసింది.హవాయి ద్వీపంలో అత్యంత క్రియాశీల అగ్నిపర్వతాల్లో 'కిలోవేయ' ఒకటి. ఇది హొనోలులుకు దక్షిణంగా దాదాపు 200 మైళ్ల దూరంలో ఉన్నది. యూఎస్ జియోలాజికల్ ప్రకారం ప్రకారం ఇది సెకనుకు సగటున 6,750 క్యూబిక్ అడుగుల లావాను ఉత్పత్తి చేస్తుందని అంచనా. తొలుత మంగళవారం విస్ఫోటనం చెందిన అగ్నిపర్వతం.. బుధవారం మరోసారి బద్ధలై పెద్దఎత్తున లావాను వెదజల్లింది. కాగా, ఈ ఏడాది మార్చిలో కూడా రెండుసార్లు ఈ అగ్నిపర్వతం బద్ధలైన విషయం తెలిసిందే. మొత్తంగా ఈ అగ్నిపర్వతం విస్ఫోటనం చెందడం డిసెంబర్ నుండి ఇది 32వ సారికావడం గమనార్హం. అయితే, ఈ పర్వతం ఎత్తైన ప్రాంతంలో ఉండటం వల్ల ప్రజలకు ఎలాంటి ముప్పు లేదని అధికారులు పేర్కొంటున్నారు.

## భూకంపంలో 2,200మంది చనిపోయారు:ఆఫ్ఘనిస్తాన్

**న్యూఢిల్లీ - ప్రజా స్వేచ్ఛ**
ఆఫ్ఘనిస్తాన్‌లో భూకంప మృతుల సంఖ్య 2,200ను దాటినట్లు అధికారులు గురువారం ప్రకటించారు. తూర్పు ఆఫ్ఘనిస్తాన్‌లో ఆదివారం అర్ధరాత్రి శక్తివంతమైన భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 6.0 గా నమోదైంది. భూకంపం ధాటికి పాకిస్తాన్ సరిహద్దులోని పర్వతప్రాంతమైన కునార్ ప్రావిన్స్‌లో మొత్తం 2,217మంది మరణించగా, సుమారు 4,000మంది గాయపడినట్లు తాలిబన్ ప్రభుత్వ డిప్యూటీ ప్రతినిధి హముద్దుల్లా ఫిత్రాత్ గురువారం ఎక్స్‌లో పేర్కొన్నారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని అన్నారు. మట్టి, రాళ్లతో కట్టిన ఇళ్లు కూలిపోవడంతో వందలాది మంది నిరాశ్రయులయ్యారని అన్నారు.

# ట్రేడ్ టారిఫ్స్ తీరు దారుణం

(మొదటి తరువాయి)

మాట్లాడాలని ట్రంప్‌కు హితవు పలికారు. ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు ఉన్నప్పటికీ, చివరికి అన్ని విషయాలూ కొలిక్కివస్తాయని పుతిన్ అన్నారు. మళ్లీ ఆయా దేశాల మధ్య సాధారణ పరిస్థితులు చూస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని కేవలం ఒక సాకుగా మాత్రమే చూపి ట్రంప్ ప్రవర్తిస్తున్నారని పుతిన్ చెప్పారు. దీనికి ఉదాహరణగా ఉక్రెయిన్ యుద్ధానికి ప్రత్యక్ష సంబంధం లేని బ్రెజిల్ దేశంపై అమెరికా అదనపు సుంకాలను విధించడాన్నీ ఆయన ఎత్తి చూపారు. ఈసందర్భంగా మోదీతో కారులో జరిగిన సీక్రెట్ సంభాషణ గురించి ఓ విలేకరి ఆయన్ను ప్రశ్నించారు. దీనికి పుతిన్ బదులిస్తూ.. 'అదేం పెద్ద రహస్యం కాదు. అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన చర్చల గురించి మోదీకి వివరించానని పేర్కొన్నారు. కాగా.. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించే అంశంపై ట్రంప్, పుతిన్‌లు ఇటీవల అలాస్కాలో సమావేశమయిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఈ ఇద్దరు నేతలు కారులో ప్రయాణించారు. ఆ కారులో అమెరికా అధినేతతో జరిగిన సంభాషణ వివరాలు కూడా ఇప్పుడు పుతిన్ పంచుకున్నారు. ట్రంప్‌తో తన సంభాషణ బ్రోకెన్ ఇంగ్లీష్‌లోనే జరిగిందని తెలిపారు. తాము 30 సెకన్లు మాత్రమే మాట్లాడుకున్నామని.. ట్రంప్ ఆరోగ్యంగా ఉండటం చూసి సంతోషంగా ఉన్నానని అతనితో చెప్పినట్లు- వెల్లడించారు. ఎస్‌సీవో సదస్సుకు పుతిన్ తన వాహన కాన్వాయ్‌ను తీసుకొచ్చారు. పది నిమిషాలు నిరీక్షించి మరీ.. మోదీని పుతిన్ తన కారులో తీసుకెళ్లారు. దాదాపు ముప్పావుగంటసేపు ఇరువురి నేతలు ఏకాంతంగా మాట్లాడుకున్నారని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. పుతిన్‌తో కారులో ప్రయాణించిన ఫొటోను మోదీ నాడు ఎక్స్‌లో పంచుకున్నారు. తమ మధ్య చర్చలు ఎప్పుడూ వివేకంతో జరుగుతాయని, ఈసారీ అద్భుతంగా సాగాయని తెలిపారు. అమెరికా సుంకాల బాదుడు నేపథ్యంలో వీరి ద్వైపాక్షిక భేటీ- తీవ్ర చర్చనీయాంశమైంది.

# చెట్లను నరికివేయడమే ఆకస్మిక వరదలు

(మొదటి తరువాయి)

హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌లలో సంభవించిన వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనలు మనం చూశాం. మీడియాలో వస్తున్న అనేక కథనాలు, వీడియోల్లో వరద నీటి ప్రవాహంతో పాటుగా పెద్ద ఎత్తున్న కలపదుంగలు కొట్టుకొచ్చాయి. ఆ ప్రాంతాల్లో చెట్లను విస్తృతంగా నరికివేయడం వల్లే ఇదంతా జరిగినట్లు కనిపిస్తోందని' అన్నారు. ఈ అంశంపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని విచారించిన సుప్రీం కోర్టు దీనిని తీవ్రమైన సమస్యగా అభివర్ణించింది. కేంద్ర ప్రభుత్వంతో పాటు సంబంధిత రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్, పంజాబ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు రెండు వారాల్లో సమాధానం ఇవ్వాలని నోటీసులు జారీ చేసింది. అదేవిధంగా, వరద నీటిలో తేలుతున్న చెట్ల దుంగల వీడియోలను పరిశీలించి మూలకారణాలపై నివేదిక అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది.

# ఒటరు కార్డులు ఒకటికి మించి ఉంటే నేరం

(మొదటి తరువాయి)

ఇందుకోసం ఆన్‌లైన్‌లోనూ వెసులుబాటు- ఉందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీ మీడియా-పబ్లిసిటీ- సెల్ ఛైర్మన్ పవన్ ఖేడాకు రెండు ఓటరు కార్డులున్నాయనే ఫిర్యాదు రావడంతో ఎన్నికల సంఘం ఆయనకు ఇటీవల నోటీసు జారీచేసింది. దీనిపై ఖేడా స్పందిస్తూ.. ఎన్నికల అధికారుల తీరును తప్పుపట్టారు. డిలీట్ చేయాలని గతంలోనే దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఈసీ నిర్లక్ష్యంగా వ్యవహరించి ఓటరు జాబితా నుంచి తన పేరు తొలగించలేదన్నారు.

# గణేశ నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

(మొదటి తరువాయి)

సుధీర్‌బాబు, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌లతో కలిసి బుధవారం వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతకుముందు బాలాపూర్ గణనాథుడిని వారు దర్శించుకున్నారు. బాలాపూర్ నుంచి మొదలయ్యే శోభాయాత్ర చార్మినార్ సర్కిల్, మొజంజాహి మార్కెట్, తెలుగు తల్లి వంతెన మీదుగా ప్రధాన నిమజ్జన కేంద్రమైన హుస్సేన్ సాగర్‌కు చేరుకోనుంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులు చేయాల్సిన ఏర్పాట్లు-, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ మళ్లింపు, భద్రతా చర్యలపై అధికారులు చర్చించారు. నిమజ్జన పర్వం ప్రశాంతంగా జరిగేలా భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు- చేస్తున్నామని సీపీ ఆనంద్ తెలిపారు. 30 వేల మంది పోలీసులు బందోబస్తులో ఉంటారని పేర్కొన్నారు. కాగా, సెప్టెంబరు 2వ తేదీ వరకు గ్రేటర్ పరిధిలో 1,21,905 విగ్రహాల నిమజ్జనం జరిగిందని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో జీహెచ్‌ఎంసీ పేర్కొంది. అత్యధికంగా కూకట్‌పల్లి జోన్‌లో 41 వేలకుపైగా, శేరిలింగంపల్లిలో 21 వేలకుపైగా విగ్రహాల నిమజ్జనం జరిగింది. అత్యల్పంగా చార్మినార్‌లో 6,254 విగ్రహాలు గంగ ఒడికి చేరాయి. మహా నిమజ్జనం నేపథ్యంలో రవాణా శాఖ వాహనాలను అందుబాటులోకి తీసుకు వచ్చింది. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సిఫారసు మేరకు స్థానిక రవాణా శాఖ కార్యాలయాల్లో నిర్వాహకులకు వాహనాలు సమకూరుస్తారు. నేరుగా ఆర్‌టీఏ అధికారులకు దరఖాస్తు చేసుకున్నా అందుబాటులో ఉన్న వాహనాలను పంపుతామని ఓ అధికారి తెలిపారు. ఇప్పటి వరకు 1500లకుపైగా అభ్యర్థనలు వచ్చాయని తెలిపారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో బుధవారం రాత్రి ప్రభుత్వ శాఖల అధికారులతో సీపీలు సమీక్ష నిర్వహించారు. సమావేశంలో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావినూతల శశిధర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సామూహిక వినాయక నిమజ్జనోత్సవానికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రానున్నారని తెలిపారు. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ గతేడాది 13,250 విగ్రహాల నిమజ్జనం జరగగా ఈ సంవత్సరం ఇప్పటికే 11,700 జరిగాయని తెలిపారు. సామూహిక వినాయక నిమజ్జనోత్సవాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి సూచించారు.

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

(మొదటి తరువాయి)

తెలుసుకున్నారు. భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించడం ద్వారా వరదల వల్ల ఎక్కువ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్, స్థానిక యంత్రాంగం సహాయక చర్యల్లో పాల్గొన్నాయని తెలిపారు. సమస్య వచ్చినప్పుడు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరదలతో నష్టపోయిన అన్ని నియోజకవర్గాలకు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ రూల్స్ ప్రకారం వరద నష్టం వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు, వైద్యం, ప్రాజెక్టులపై ప్రణాళిక ప్రకారం పని చేయాలని చెప్పారు. యూరియా సరఫరాలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరద నష్టం ఎక్కువగా జరగకుండా అప్రమత్తమై, సరైన సమయంలో స్పందించి చర్యలు చేపట్టిన అధికారులను ఆయన అభినందించారు. పరిపాలనా సౌలభ్యం కోసం వివిధ శాఖలను ఏర్పాటు- చేసుకున్నామని తెలిపారు. క్రైసిస్ మేనేజ్మెంట్ సమయంలో శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు వివిధ శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. సమస్య వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో వ్యవహరించాలని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పకడ్బందీగా అమలు చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాబోయే 15 రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఇంచార్జ్ మంత్రి సీతక్క ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను సమీక్షలో సీతక్క దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుంచి రిలీఫ్ ఫండ్‌ను రాబట్టుకోవాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత ప్రణాళికలు రూపొందించడానికి అధికారులు కృషి చేయాలని సీఎం వివరించారు. యూరియా రైతులు ఎక్కువ సేపు లైన్లో నిలబడి అలిసిపోతున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలిసిపోవడం వల్ల అసలు యూరియా లేదని చెప్తున్నారని పేర్కొన్నారు. యూరియా సరిపడా అందుబాటులో ఉందని చెప్పుకొచ్చారు. అందరూ ఒకే దగ్గర ఉండేసరికి యూరియా కోసం ఉన్న లైన్ పెద్దగా కనిపిస్తుందని స్పష్టం చేశారు. లైన్లో చివర ఉన్న వారికి యూరియా ఇవ్వాలంటే 8 గంటల సమయం పడుతుందని వివరించారు. ఆ 8 గంటలు లైన్లో నిలబడలేక, సహనం కోల్పోయి.. ధర్నాలు చేస్తున్నారని అన్నారు. రైతులను ఎవరో ఒకరు తీసుకెళ్లి కావాలనే రోడ్ల మీద కూర్చో పెడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అలా కాకుండా వారికి టోకెన్లు ఇచ్చి సమయానికి యూరియా సరఫరా చేయాలన్నారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్, సలహాదారు షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి

(మొదటి తరువాయి)

ఇవ్వాలని కోరారు. పంటలు, ప్రజల ఆస్తులు, రహదారులు, చెరువులకు జరిగిన నష్టంపై వివరణ ఇచ్చారు. దాదాపు రూ.5,018 కోట్ల విలువైన నష్టం జరిగిందని, రాష్ట్రానికి విపత్తు నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోం మంత్రిని కోరారు. గతేడాది సెప్టెంబర్‌లో వరదల వల్ల రూ.11,713 కోట్ల నష్టం జరిగితే.. రూ.416.80 కోట్లు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. కేంద్రం మరిన్ని విపత్తు నిధులు ఇచ్చి రాష్ట్రాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులు, రుణాలు తదితర అంశాలపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి విన్నవించారు. పామాయిల్‌పై తగ్గించిన సుంకాల వల్ల రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోతారని వివరించినట్టు- మంత్రులు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న విద్యాసంస్థలకు ఆర్థిక సాయం అందించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం అంచనాలను వివరించనున్నట్టు చెప్పారు. తాజా భారీ వర్షాలు, వరదలతో తెలంగాణ రాష్ట్రం అతలాకుతలం అయిన నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ- ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర పరిస్థితులను వివరించారు. మధ్యాహ్నం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో సమావేశమైన భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, లోన్ రీస్ట్రక్చరింగ్ అంశాలపై చర్చించారు. అంతేకాదు, తెలంగాణలో విస్తారంగా పండించే పామాయిల్‌పై విధిస్తున్న సుంకాలను తగ్గించాలని కోరారు. రాష్ట్రంలోని విద్యాసంస్థలకు అవసరమైన ఆర్థిక సాయం అందించాలన్న విజ్ఞప్తులను కూడా నిర్మల సీతారామన్ దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్రంలో వరదల వల్ల జరిగిన భారీ నష్టాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లి, కేంద్రం నుంచి సహకారం కోరామని భట్టి తెలిపారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, తెలంగాణలో వందేళ్లలో ఎన్నడూ లేని విధంగా వర్షపాతం నమోదైందని, దాంతో రహదారులు, పంటలు, ఆస్తులకు విపరీత నష్టం జరిగిందని పేర్కొన్నారు. మొన్న ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే చేశారు. ఇవాళ ప్రత్యక్షంగా పర్యటించారు. ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షాకు అందజేసామని అన్నారు. త్వరలో పూర్తి నివేదికను కూడా సమర్పిస్తాం అని తెలిపారు. అలాగే, గతంలోనూ వరదల సమయంలో కేంద్ర బృందాలు వచ్చి పర్యటించినప్పటికీ, ప్రత్యేకంగా ఎలాంటి వరద సాయం రాష్ట్రానికి అందలేదని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు కేంద్రం ప్రత్యేక గ్రాంట్లు ఇస్తోంది. అదే విధంగా తెలంగాణకు కూడా ప్రత్యేక గ్రాంట్ కేటాయించాలి. వరదల కారణంగా ఇప్పటివరకు జరిగిన నష్టం సుమారు రూ.5 వేల కోట్లు-. ఈ ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షా కి అందజేసామని తుమ్మల స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రుల ఈ ఢిల్లీ పర్యటనపై అన్ని వర్గాల దృష్టి సారించింది. వరద నష్టంపై కేంద్రం స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటుందో అన్న ఆసక్తి నెలకొంది.

# జీఎస్టీ సంస్కరణలతో దేశ ప్రజలకు దీపావళి గిఫ్ట్

(మొదటి తరువాయి)

ఛత్‌పూజకు ముందే ప్రజలకు రెట్టింపు ఆనందం ఉంటుందని హామీ ఇచ్చామని.. చెప్పినట్లుగానే ప్రజలకు సంతోషకరమైన నిర్ణయాలు తీసుకున్నామన్నారు. జాతీయ అవార్డులు పొందిన టీచర్లను ఉద్దేశించి మాట్లాడిన మోదీ పన్నులపై కాంగ్రెస్ అనుసరించిన తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చిన్నారుల చాక్లెట్ల నుంచీ ప్రతి వస్తువుపైనా భారీగా పన్ను వసూలు చేసిందన్నారు. ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే మా ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. దేశాన్ని స్వావలంబన దిశగా మార్చడానికి తదుపరి తరం సంస్కరణలు అవసరమని భావించానని.. అందుకే జీఎస్టీ పన్ను విధానంలో చారిత్రాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. కొత్త సంస్కరణల వల్ల ఆత్మనిర్భర భారత్ లక్ష్యం మరింత ముందే సాకారం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. జీఎస్టీ శ్లాబుల సవరణలతో అందరికీ ప్రయోజనం ఉంటుందని.. సమయాన్ని బట్టి సంస్కరణలు అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. భారతదేశ స్వాతంత్య్రం తర్వాత జీఎస్టీ సంస్కరణలు అతిపెద్ద నిర్ణయంగా అభివర్ణించారు. సంస్కరణలతో జీఎస్టీ పన్ను విధానం మరింత సులభతరంగా, పారదర్శకంగా మారింద న్నారు. జీఎస్టీ సంస్కరణలు దేశానికి మద్దతు, వృద్ధికి డబుల్ డోస్ అని అభివర్ణించారు. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థకు సరళమైన పన్ను వ్యవస్థ, జీవన నాణ్యతను మెరుగుపరచడం, వినియోగం మరియు వృద్ధిని పెంచడం, వ్యాపార సౌలభ్యత, సహకార సమాఖ్యవాదం అనే ఐదు రత్నాలను జోడించాయని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సరైన సమయంలో మార్పులు అవసరమని.. అలా అయితేనే ప్రపంచంలో మన దేశాన్ని సరైన స్థానంలో నిలబెట్టొచ్చన్నారు. సెప్టెంబర్ 22న అంటే నవరాత్రి మొదటి రోజున జీఎస్టీ తదుపరి తరం సంస్కరణలు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. కాగా, జీఎస్‌టీ-లో భారీ సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇప్పటివరకూ 5, 12, 18, 28 శాతాల్లో నాలుగు రకాలుగా ఉన్న జీఎస్టీ ట్యాక్స్ స్లాబ్‌లను ఇకపై 5 శాతం, 18 శాతం స్లాబ్‌లకే పరిమితం చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ హయాంలో భారీగా పన్నులు వేశారు. చిన్నారుల చాక్లెట్లపైనా 21శాతం పన్ను వసూలు చేశారు. నేనే ఆ పని చేసివుంటే.. నాపై తీవ్ర విమర్శలు చేసేవారు. మా ప్రభుత్వ విధానం మాత్రం ప్రజలకు అనుకూలంగా వెళ్లడమే. నవరాత్రి తొలి రోజు నుంచే జీఎస్టీ కొత్త రేట్లు- అమల్లోకి రానున్నాయి. ఈ సంస్కరణల ద్వారా ఆర్థిక వ్యవస్థకు కొత్తగా పంచరత్నాలను జోడించాం. జీఎస్టీ రేట్ల తగ్గింపుతో పేదలు, మధ్యతరగతి, మహిళలు, విద్యార్థులు, రైతులు, యువత.. ప్రతిఒక్కరికీ ప్రయోజనం ఉంటుంది. వీటివల్ల మరింత ముందుగానే ఆత్మనిర్భర భారత్ సాకారమవుతుంది. హెయిర్‌క్లిప్‌లు కూడా విదేశాల నుంచి తెచ్చుకునే విధానం మారాలి. ప్రస్తుతం రూ.లక్ష కోట్ల విలువైన వంటనూనె దిగుమతి చేసుకుంటున్నాం. ఇంత మొత్తం బయటకు వెళ్లకుండా ఆపగలిగితే ఎన్నో పాఠశాలలు నిర్మించుకోవచ్చు. చంద్రయాన్ విజయంతో శాస్త్రవేత్తలు కావాలనే కాంక్ష మన విద్యార్థుల్లో పెరిగింది. నూతన ఆవిష్కరణలకు సమయం ఆసన్నమైంది. టీచర్లు విద్యాబుద్ధులు నేర్పడమే కాదు.. యువతరానికి దారి చూపాలి. చిన్నారుల్లో డిజిటల్ దుష్ప్రభావాన్ని కూడా తగ్గించే బాధ్యత మనపై ఉంది. గ్యాంబ్లింగ్ విషయంలో ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. గాంధీజీ నినాదం స్వదేశీ.. దాన్ని అందరం అమలు చేద్దాం. దేశీయ ఉత్పత్తుల వినియోగంతో దేశ రూపురేఖలు మారిపోతాయి. మేడిన్ ఇండియాపై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించాలి. మనదేశంలో తయారైన వస్తువులనే వాడాలి.

# నేడు రేషన్ దుకాణాలు బంద్

(మొదటి తరువాయి)

హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చి 21 నెలలు గడుస్తున్నా వాటిని పట్టించుకోవడం లేదని తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆరోపించింది. వీటితో పాటు- డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, దుకాణాల అద్దె, బియ్యం దిగుమతి ఛార్జీలను కూడా ప్రభుత్వమే చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గత ఐదు నెలలుగా కమీషన్ బకాయిలతో పాటు గన్నీ బ్యాగుల బిల్లులను కూడా ప్రభుత్వం చెల్లించక పోవడంపై డీలర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యల పట్ల ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బత్తుల రమేశ్ బాబు విమర్శించారు. తాము ప్రకటించిన ఒకరోజు బంద్‌తోనైనా ప్రభుత్వం స్పందించాలని, లేనిపక్షంలో తమ ఆందోళనను ఉధృతం చేస్తామని డీలర్లు హెచ్చరించారు. తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చకపోతే, రాష్ట్రవ్యాప్తంగా నిరవధికంగా బియ్యం పంపిణీ నిలిపివేస్తామని స్పష్టం చేశారు. పెండింగ్ బకాయిలు చెల్లించకపోతే త్వరలోనే సచివాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరికలు జారీ చేశారు.

# కవిత తనకు తానే గొయ్యి తవ్వుకున్నారు

(మొదటి తరువాయి)

విడ్డూరంగా ఉందని పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. పేగు బంధం కన్నా తనను నమ్ముకున్న కోట్లాది ప్రజలే, పార్టీ శ్రేణులు ముఖ్యమని కేసీఆర్ నిరూపించారు. పార్టీ తర్వాతే ఎవరైనా అని కేసీఆర్ సందేశం ఇచ్చారు. పార్టీ నుండి సస్పెండ్ అయినా కవిత మాటలు అర్థ రహితం.. తీవ్రంగా ఖండిస్తున్నాం. కవిత వ్యాఖ్యలను తన విజ్ఞతకు వదిలేస్తున్నాం. ఇంకోసారి హరీష్ రావు గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు. సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో కవిత పని చేస్తున్నారు. పార్టీ ఉంటె ఎంత పోతే ఎంత అని కవిత మాట్లాడొచ్చా..? కవితనే కేసీఆర్‌కు మచ్చ తెచ్చిందని ప్రజలు భావించారు. కేసీఆర్ తీసుకున్న నిర్ణయం గొప్పది అని పద్మా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# సింగరేణికి ఫైవ్ స్టార్ రేటింగ్

(మొదటి తరువాయి)




ఎక్స్ -టె-న్షన్, ఇల్లెందు ఏరియాకి చెందిన జే కే-5 ఓసి, భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే-6 గని, ఆర్కే న్యూ-టె-క్ గనులు ఉన్నాయి. గతంలో ఎప్పుడూ లేని విధంగా నాలుగు గనులకు 5 స్టార్ రేటింగ్ లభించడంపై సీఎండీ బలరామ్ హర్షం వ్యక్తం చేశారు.

## సంపాదకీయం

# జిఎస్టీతో దోపిడీకి సమాధానమేదీ !



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి


జిఎస్టీ పేరుతో ఒకేదేశం..ఒకే పన్ను అంటూ ఇంతకాలం ప్రజలను పీల్చి పిప్పి చేసేశారు. లబోదిబో మంటున్నా వినకుండా గత దశాబ్దకాలంలో లక్షల కోట్లు లాగేశారు. ఇప్పుడు జిఎస్టీ సంస్కరణలు అంటూ కొంతమేర తగ్గించి చంకలు గుద్దుకుంటున్నారు. జిఎస్టీ ప్రవేశ పెట్టినప్పుడే హేతుబద్దత గురించి అన్ని వర్గాల ప్రజలు నాయకులు అనేక వినతులు చేసినా పెడచెవిన పెట్టారు. అధికారం ఉందికదాని ఇష్టానుసారం పన్నులు పెంచారు. ముక్కుపిండి వసూలు చేశారు. ఆర్థికవృద్ధి మందగించడం, గృహ రుణాలు పేరుకుపోవడం, పొదుపు క్షీణించడం, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ట్రంప్ టారిఫ్‌లే జీఎస్టీ రేట్ల మార్పునకు కారణమని భావించాలి. దేశం ఆర్థిక శక్తిగా ఎదగడానికి పన్నుల విధానం తోడ్పడాలే కానీ, గుదిబండ కాకూడదు. నిజానికి పన్నులు హేతుబద్ధంగా ఉండాలి. భారతదేశం లో పేద మధ్య తరగతి ప్రజలే ఎక్కువ. వారి జీవితాలు అంతంత మాత్రమే. వీటిని గుర్తించకుండా 18,28శాతం వరకు జీఎస్టీ పేరుతో వసూళ్లు చేశారు. ఇప్పుడేమో సంస్కరణలు అంటూ ప్రధాని మోడీ మాట్లాడుతున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో జీఎస్టీ సంస్కరణలపై మాట్లాడాను. మా ప్రతిపాదనలకు జీఎస్టీ కౌన్సిల్ అంగీకారం తెలిపింది. ఈ విషయం ప్రజలతో పంచుకోవడం సంతోషంగా ఉంది. జీఎస్టీ సంస్కరణలు పౌరుల జీవితాలను మెరుగుపరుస్తుందని అనడం వంచించడం తప్ప మరోటి కాదు. ఈ సంస్కరణలు ప్రవేశంలోనే ఎందుకు ఆలోచించలేదన్నది ముఖ్యం. ఇన్నాళ్లూ ప్రజలు నష్టపోయిన దానికి బాధ్యత ఎవరిది. కరోనా సమయంలో ప్రజలు హాహాకారాలు చేసినా జిఎస్టీ తగ్గించాలని గుర్తుకు రాలేదు. ఓట్ల కోసం పథకాలు ప్రకటించడం, పన్నులు వసూలుచేసి పందేరం చేయడం పాలన కాదు. ప్రజలు స్వేచ్ఛగా పన్నులు కట్టగలిగేలా పన్ను విధానం ఉండాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ కూడా అలాగే ఉండాలి. నల్లడబ్బు రూపంలో డబ్బులు తరలకుండా సరళీకృతపన్ను విధానాలు ఉండాలి. కానీ మోడీ ఇవేవీ ఆలోచన చేయడం లేదు. సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థిక రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై స్థూలంగా ఒక ప్రతిపాదనను కేంద్రం రూపొందించింది. దీనిపై జీఎస్టీ మండలి ఉమ్మడిగా నిర్ణయం తీసుకుంది. ఆమోదించిన మార్పులతో చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు కలుగుతుందని ప్రభుత్వం చెబుతోంది. అంటే ఇంతకాలం వీరంతా నరకం అనుభవించి నట్లుగానే గుర్తించాలి. దేశంలో దసరా, దీపావళికి ముందే పండుగ వస్తోంది. పండుగ సరుకులన్నీ అగ్గువకే అందివస్తాయని అంటున్నారు. నిజానికి మనదేశంలో 5శాతం గరిష్ట పన్నులు విధానం సరిపోతుంది. ప్రతి ఒక్కరూ పన్నులు కట్టేలాగా, అవి దేశ అభివృద్ధికి వినియోగించేలా ఉండాలి. ప్రస్తుత సరళీకరణతో పాలు, పనీర్, బిస్కెట్లు–, సబ్బులు, షాంపూల నుంచి ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, చిన్న కార్లు, బైకుల దాకా ధరలు దిగొస్తాయని అంటున్నారు. ఆరోగ్య, జీవిత బీమా మరింత చేరువ అవుతోంది. ఇంతకాలం జీవితబీమాపైనా జిఎసట్ఈ విధించారు. జీవితాబీమాపైనా పన్ను విధించడం ఎత్తేస్తే మంచిది. దసరా నవరాత్రులు ప్రారంభమయ్యే ఈ నెల 22వ తేదీ నుంచి జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి తీసుకువచ్చేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని జీఎస్టీ కౌన్సిల్ బుధవారం పచ్చజెండా ఊపింది. ప్రస్తుతమున్న నాలుగు శ్లాబులు ఇకపై 5శాతం, 18శాతం పన్నురేట్లకే పరిమితం కానున్నాయి. ఆరోగ్య, జీవిత బీమాపై జీఎస్టీ రద్దుతోపాటు– 33 రకాల అత్యవసర మందులపై ప్రస్తుతమున్న 12శాతం పన్నును పూర్తిగా తొలగించారు. నిజానికి కరోనా తరవాత ఔషధాల ధరలు అనూహ్యంగా పెరిగాయి. ఎంతగా అంటే వందనుంచి ఒక్కో ఔషధంపై 500 శాతం వరకు పెరిగింది. ముఖ్యంగా రైతులు, సామాన్య ప్రజల్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. వ్యవసాయం, వైద్య రంగానికి ఊరట కలిగించే నిర్ణయాలకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. జీఎస్టీ ఫైలింగ్‌ను కూడా సరళతరం చేస్తున్నామన్నారు. కొత్త స్లాబ్‌లతో పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలుగుతుందన్న నిర్మలా సీతారామన్ చాలా ఆహార పదార్థాలపై సున్నా శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. పేదలు, సామాన్యులు అధికంగా వాడే వస్తువులపై 5శాతం జీఎస్టీ ఉంటుందన్నారు. ప్రాణాధార ఔషధాలపై ఎటువంటి పన్ను లేదు. అమెరికా సుంకాల భారం నుంచి కొంత ఉపశమనం పొందాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశీయ వాణిజ్యాన్ని పరుగు పెట్టించేందుకు, వినియోగాన్ని గణనీయంగా ప్రోత్సహించే దిశగా నిర్ణయాలు తీసుకున్న జీఎస్‌టీ–మండలి.. పండగ సీజన్‌ను మరింత ఉత్సాహభరితంగా మార్చింది. వ్యక్తిగత బీమా పథకాలపై జీఎస్‌టీ– రద్దు చేయడం.. కోట్ల మందికి బీమాను చేరువ చేసేందుకు ఉపయోగపడనుంది. ఇంతవరకు బాగానే ఉన్నా ఔషధరంగంపై కట్టడి చేయాలి. ధరలను పెంచుతున్న ఫార్మా కంపెనీలకు ముకుతాడు వేయాలి. నిర్మాణ రంగాలకు ప్రోత్సాహం ఇవ్వాలి. అమెరికాను సుంకలపై తిడుతూ మనమే మన ప్రజలపై అత్యధిక సుంకాలను విధించుకోవడం సరికాదు. విమానయానరంగం ప్రజలకు మరింత చేరువ కావాలి. ప్రస్తుత విమాన టిక్కెట్ ధరలను సమీక్షించాలి. ఇందుకు రాజకీయంగా ఖర్చులు తగ్గించు కోవాలి. జీత భత్యాలను తగ్గించాలి. రాజకీయ నాయకుల పెన్షన్లు ఎత్తేయాలి. ఇవన్నీ చేస్తే జిఎస్టీలతో ప్రజలను వేధించడంతగ్గగలదు. రాజకీయ ఖర్చులు, అవినీతి కారణంగా దేశం భ్రష్టుపడుతున్న వేళ సంస్కరణలు ఈ దిశగా సాగాలి. రాష్ట్రాల్లో ఇష్టారీతిన ఉచిత పథకాలు ప్రకటించడం, జిఎస్టీ డబ్బుల కోసం కేంద్రం వద్ద యాచించడం రాష్ట్రాలు మానుకోవాలి. ఇలా చేయడం ప్రజలను పీడించి పన్నులు వేయడం తప్ప మరోటి కాదని గుర్తించాలి.

# 120 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

## నేడు హైదరాబాద్ శిల్పకళావేదికలో టీచర్స్‌డే
## ముఖ్యఅతిథిగా హాజరు కానున్న సీఎం రేవంత్‌రెడ్డి






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ**

ఈ ఏడాది రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు–2025కు 120 మంది టీచర్లని రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇందులో పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు 49 మంది, జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్లు, ప్రిన్సిపాళ్లు 11 మంది, డిగ్రీ కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న అధ్యాపకులు 56 మంది, సాంకేతిక విద్యాశాఖలో నలుగురు అధ్యాపకులు కలిపి మొత్తం 120 ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా గురువారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన వారికి గురుపూజోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అవార్డులను ప్రదానం చేస్తారు. వారిని సన్మానించడంతోపాటు రూ.10 వేల నగదు, ప్రశంసాపత్రం, శాలువా, బంగారుపూత పూసిన రజత పతకాన్ని అందజేస్తారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలతోపాటు మోడల్ స్కూళ్లు, కేజీబీవీల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కూడా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక చేసిన విషయం తెలిసిందే.భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం శుక్రవారం ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్ మాదాపూర్‌లోని శిల్పకళావేదికలో జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి డి శ్రీధర్‌బాబు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా కేంద్ర మంత్రులు జి కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతోపాటు ప్రత్యేక అతిథులుగా శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, రాష్ట్ర మంత్రులు, పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతోపాటు విశిష్ట అతిథిగా సీఎస్ కె రామకృష్ణారావు పాల్గొంటారు.

# రేప్ బాధితురాలికి రేపిస్ట్ ఇంట్లోనే ఆశ్రయం!

బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో అధికారుల దుర్మార్గం
మళ్లీ బాలికపై పదేపదే
లైంగికదాడికి పాల్పడ్డ నిందితుడు




**భోపాల్ -ప్రజా స్వేచ్ఛ**

బీజేపీ పాలిత మధ్య ప్రదేశ్‌లోని పన్నా జిల్లాలో దారుణం జరిగింది. 15 ఏళ్ల వయసుగల అత్యాచార బాధితురాలికి ఆమెను రేప్ చేసిన నిందితుని ఇంట్లోనే ఆశ్రయం కల్పించారు. అక్కడ ఆ రేపిస్ట్ ఆమెపై మళ్లీ మళ్లీ రేప్ చేశాడు. ఛతర్‌పూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బాధితురాలు ఈ ఏడాది జనవరి 16న బడికి వెళ్లేందుకు ఇంటి నుంచి బయల్దేరింది. కానీ ఆ తర్వాత ఇంటికి చేరుకోలేదు. ఆమె కనిపించడం లేదంటూ ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆమెను, ఆమెపై అత్యాచారం చేసిన వ్యక్తిని ఫిబ్రవరి 17న హర్యానాలోని గురుగ్రామ్‌లో పోలీసులు గుర్తించారు. నిందితుడు వేరొక గ్రామానికి, వేరొక సామాజిక వర్గానికి చెందినవాడు. బాలికను కిడ్నాప్ చేసి, రేప్ చేసినందుకు పోక్సో చట్టం కింద అతనిని అరెస్ట్ చేసి, జైలుకు పంపించారు. బాధితురాలిని పునరావాసం కోసం బాలల సంక్షేమ కమిటీ (సీడబ్ల్యూసీ)కి పంపించారు. ఈ కమిటీ మొదట ఆమెకు పన్నాలోని వన్ స్టాప్ సెంటర్‌లో ఆశ్రయం కల్పించింది. ఆ తర్వాత నిర్దేశిత విధానాలను పక్కనబెట్టి, నిందితుని వదిన ఇంటికి బాధితురాలిని పంపించింది. నిందితుని వదిన, బాధితురాలు వరుసకు అక్కచెల్లెళ్లు అవుతారు. నిందితుడు జైలు నుంచి వచ్చిన తర్వాత మళ్లీ బాధితురాలిపై పదే పదే అత్యాచారం చేశాడు. కమిటీ నిర్లక్ష్యం వల్ల నిందితునికి అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. పన్నా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజల సమస్యల పరిష్కార కార్యక్రమానికి హాజరైన బాధితురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి, సీడబ్ల్యూసీకి ఇచ్చిన ఆదేశాల్లో, "మీరు ఇచ్చిన రూలింగ్‌ను మరోసారి సమీక్షించుకోండి" అని ఆదేశించారు. దీంతో సీడబ్ల్యూసీ చైర్మన్, తదితర అధికారులు తమ తప్పును కప్పిపుచ్చుకోవడం కోసం ఆ బాలికను తిరిగి వన్ స్టాప్ సెంటర్‌కు ఏప్రిల్ 29న పంపించారు. అక్కడ బాధితురాలికి కౌన్సెలింగ్ నిర్వహించినపుడు ఆమెపై అదే నిందితుడు లైంగిక దాడులకు పాల్పడినట్లు తెలిసింది. ఈ విషయాన్ని వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, జిల్లా మహిళ, శిశు అభివృద్ధి శాఖ అధికారి కప్పిపుచ్చారు. కానీ మీడియా ద్వారా ఈ దారుణాలు వెలుగు చూశాయి. దీంతో సీడబ్ల్యూసీ చైర్మన్, సభ్యులుబీ వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్, కౌన్సెలర్‌లపై కేసులు నమోదు చేశారు.

# నైజీరియాలో పడవ ప్రమాదం..

## 60 మంది మృతి



**అబుజా -ప్రజా స్వేచ్ఛ**

నైజీరియాలో జరిగిన పడవ ప్రమాదంలో 60 మంది మృతి చెందారు. నైజర్ రాష్ట్రంలో బోర్గు ప్రాంతంలోని గౌసావా కమ్యూనిటీకి సమీపంలో మాలి నదిలో స్థానిక కాలమానం ప్రకారం.. మంగళవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఈ విషాదం చోటుచేసుకుంది. సామర్థ్యానికి మించి ప్రయాణికులు ఉన్నందునే పడవ ప్రమాదానికి గురైనట్లు అధికారులు తెలిపారు. ప్రమాద సమయంలో పడవలో వంద మంది పైగా ఉన్నట్లు పేర్కొన్నారు. మలాలే జిల్లాలో తుంగన్ సులే పట్టణం నుంచి దుగ్గ పట్టణానికి ఈ పడవ వెళ్లాల్సివుంది. అయితే మార్గమధ్యలో నది జలాల్లోని ఒక దుంగను ఢకొనడంతో పడవ బోల్తా పడిందని నైజర్ రాష్ట్ర అత్యవసర నిర్వహణ సంస్థ బుధవారం తెలిపింది. ఈ ప్రమాదం నుంచి 24 మందికి పైగా రక్షించామని వెల్లడించింది. 10 మంది మంది పరిస్థితి విషమంగా ఉందని, మిగిలిన వారి గాలింపు చర్యలను కొనసాగిస్తున్నట్లు తెలిపింది. కాగా, నైజీరియాలో పడవ ప్రమాదాలు తరచుగా సంభవిస్తుంటాయి. ముఖ్యంగా మార్చి నుంచి అక్టోబర్ వరకూ వర్షాకాలంలో నదులు, సరస్సులు పొంగిపొర్లుతుంటాయి. సరైన భద్రతా సౌకర్యాలు లేకపోవడం, రద్దీ వంటి కారణాలతో ప్రమాదాలు జరుగుతుంటాయి.

# అండగా నిలుస్తాం..





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**-శాశ్వత ప్రాతిపాదికన పనులు చేపడతాం**
**-పంట నష్టపరిహారం అందజేస్తాం**
**-ఇండ్లు నష్టపోయిన వారికి ప్రత్యేక కోటా**
**-సర్వస్వం కోల్పోయిన వారికీ పరిహారం**
**-కొడంగల్‌తో సమానంగా కామారెడ్డి అభివృద్ధి**
**-విపత్తుల వేళ అప్రమత్తంగా ఉండాలి**
**-కామారెడ్డి జిల్లా పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి**
**-వరద ప్రభావిత ప్రాంతాల సందర్శన**
**-అధికారులకు ఆదేశాలు.. రైతులకు భరోసా**

**నిజామాబాద్ , ప్రజా స్వేచ్ఛ**

'భారీ వర్షాలతో ,వచ్చిన వరదల వల్ల పేదలు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. వందేండ్లలో రాని వరద వచ్చింది. వరద పరిస్థితులు తలెత్తినప్పుడు సాధారణంగా అంతా సమసిపోయిన తర్వాత నాయకులు వస్తుంటారు.. కానీ వరదలు సంభవించిన వెంటనే మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేశ్‌షెట్కార్‌ను పంపి పరిస్థితిని అంచనా వేయించా. ఏరియల్ సర్వే చేసి ప్రాథమిక అంచనాకు వచ్చి తక్షణ సాయం అందేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశా. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయడంతో ప్రాణనష్టం వాటిల్లకుండా చూడగలిగాం. వరదలతో నష్టపోయిన వారందరినీ ఆదుకుంటాం. ఎవరూ అధైర్య పడొద్దు అండగా నిలుస్తాం" అంటూ సీఎం రేవంత్‌రెడ్డి భరోసా కల్పించారు. గత నెల 28, 29 తేదీల్లో కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రాంతాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం పరిశీలించారు. మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి పర్యటించారు. మొదట లింగంపేట్‌లో కొట్టుకుపోయిన బ్రిడ్జిని, వరదలతో నీట మునిగిన పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నెలకొన్న నష్టాన్ని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సీఎంకు వివరించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జీఆర్ కాలనీని సందర్శించి వరద ముంపునకు గురైన కుటుంబాలను కలిసి వారితో మాట్లాడారు.అనంతరం సీఎం మాట్లాడుతూ.. వరదల సమయంలో ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లడం వల్ల ప్రాణ నష్టం తగ్గిందని తెలిపారు. కామారెడ్డి పట్టణంలో ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలకు జరిగిన నష్టం మరోసారి రాకుండా శాశ్వత పరిష్కారం ఆలోచించాలని ముఖ్యమంత్రి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌కు, సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం 100శాతం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు. వరదలతో స్కూళ్లలో చదువుకునే పిల్లలు వారి పుస్తకాలు కోల్పోయారని.. కలెక్టర్ తన ఫండ్స్ కింద తక్షణసాయంగా నిధులు కేటాయించాలన్నారు. స్థానికంగా దాతల సాయం కూడా తీసుకోవాలని సూచించారు. కామారెడ్డిలో బీడీ పరిశ్రమ, ఫార్మా కంపెనీలకు ప్రసిద్ధని, అలాంటి వారిని గుర్తించి కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేతో కలిసి ఒక రోజు సమావేశం నిర్వహించి వారి నుంచి సాయం పొందాలని సూచించారు.

**కొడంగల్ స్థాయిలో కామారెడ్డి అభివృద్ధి..**


కామారెడ్డి నియోజకవర్గాన్ని సైతం కొడంగల్ స్థాయిలో అభివృద్ధి చేయించే బాధ్యత తనదేనని సీఎం స్పష్టంచేశారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా ఉండేందుకు తాను ముందుంటానని తెలిపారు. 103 సంవత్సరాల క్రితం రూ.23 లక్షలతో నిర్మించిన పోచారం ప్రాజెక్టు భారీ వరదలను తట్టుకొని ధృడంగా నిలబడిందని అన్నారు. అధికారులతో సమీక్షించిన తర్వాత వరదసాయం ప్రకటిస్తామని భరోసా కల్పించారు. ఇండ్లు కోల్పోయిన వారికి విపత్తు కింద ప్రత్యేక కోటా ఉంటుందని, ఆ మేరకు ఇండ్లు మంజూరు చేయాలని సూచించారు.

**అధికారుల సమీక్షలో తక్షణ సహాయక చర్యలకు ఆదేశాలు**

పర్యటన అనంతరం కామారెడ్డి కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్షించారు. సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండి నష్ట నివారణా చర్యలు వేగవంతంగా చేపట్టారని అభినందించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించాలన్నారు. విపత్తు సమయంలో పాలనా యంత్రాంగం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నష్టాన్ని శాస్త్రీయంగా అంచనా వేసి పారదర్శక నివేదికలు రూపొందించి కేంద్రానికి పంపాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదికలు తయారు చేయాలని, విధుల్లో అలసత్వం కనబరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పోచారం డ్యామ్ మరమ్మతు పనులను శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. సమస్యలు వచ్చినప్పుడు మాత్రమే కాకుండా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండే విధంగా జిల్లా యంత్రాంగం పని చేయాలని స్పష్టం చేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదల వలన జరిగిన నష్టాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కాగా, వరదల్లో మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.5లక్షల సాయాన్ని సీఎం అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్‌గాంధీ హన్మంతు, ఎస్పీ రాజేష్ చంద్ర, ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మదన్ మోహన్ రావు, లక్ష్మికాంతారావు, భూపతిరెడ్డి, కాటిపల్లి రమణారెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం**



**భువనగిరి, ప్రజా స్వేచ్ఛ ,...**

భువనగిరి మండలం బస్వాపూర్,గ్రామానికి చెందిన రాసాల కొమురయ్య ఇటీవల అనారోగ్యానికి గురికావడం జరిగింది.వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని బోనగిరి శాసన సభ్యులు కుంభం, అనిల్ కుమార్ రెడ్డి ప్రభుత్వ సహాయ నిధి నుండి ఎల్ఓసి ద్వారా వారి వైద్యం కోసం రూ,3,50,000 మూడు లక్షల యాభై వేల రూపాయలను వారికి,అందించడం జరిగింది. పేద ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు ఆర్థిక ఇబ్బందులు,ఉండకూడదని వారు కూడా మెరుగైన వైద్య సేవలు,పొందాలని ప్రైవేటు ఆసుపత్రిలో లాగా వైద్యం చేయించుకోవాలని ఎవరు కూడా ఇబ్బందులకు గురి కావద్దని వారికి మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో భువనగిరి బ్లాక్ కాంగ్రెస్, అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ పాండు,రాసాల నవీన్ రాసాల అలివేల పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు

**మాలిస్ శివ కుమార్ రెడ్డి**




**దోమ మండలం , ప్రజా స్వేచ్ఛ**

దోమ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రోసినిండ్ ను లబ్ధి దారునికి అందజేసి భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాలిస్ శివకుమార్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్యాల మల్లేష్, కొండని రాజు, గోద గోపాల్, కారోబార్ తిరుపతి పాల్గొన్నారు.

# అవంతిపురం గ్రామంలో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ప్రారంభించిన...

**ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ**



**మిర్యాలగూడ, ప్రజా స్వేచ్ఛ...**

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ లు పాల్గొని ప్రారంభించడం జరిగింది.. అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటరు.అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు నిర్వహించిన హెల్త్ క్యాంప్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో కోతుల బెరదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే పట్టణంలో వీధి కుక్కల వలన కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని వాటిని నియాంత్రించేందుకు ఈ ఏబీసీ సెంటర్ నీ ప్రారంభిస్తునట్టు తెలియజేసారు. అలాగే మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలకుగాను వారి ఆరోగ్యం విషయం తగిన జాగ్రత్తల కోసం ఈరోజు హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# పాములపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

**-ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలి ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ**



**మాడుగులపల్లి/ ప్రజా స్వేచ్ఛ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు అర్హులైన పేదలకు మంజూరు చేసి నిర్మాణాన్ని చేపడుతుంది. మాడుగులపల్లి మండలం పాములపహాడ్ గ్రామంలో పది సవంత్సరాల నుండి ఎదురు చూస్తున్న ఇందిరమ్మ ఇండ్ల కల ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో స్థానిక మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో ఈరోజు పాములపాడు గ్రామానికి 41ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. వాటికీ ఎంపీడీవో సంగీత, హౌసింగ్ ఏఈ జ్యోతి రెడ్డి, భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. వెంటనే అన్ని ఇండ్లకు ముగ్గులు పోయడం జరిగింది. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షుడు సబ్బు హరికృష్ణా రెడ్డి మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో పది సవంత్సరాలలో ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని, డబల్ బెడ్రూమ్ ఇస్తానని చెప్పి పేద ప్రజలను ఎంతో మోసం చేసిన ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు ఎన్నికుట్రలు చేసిన కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం చేయాలనీ ఉద్దేశంతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మొదటి విడతలో పెద్ద సంఖ్యలో ఇండ్లు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మొదటి విడతలో ఇండ్లు రానివారు ఉంటే రెండు విడితలో వస్తాయని ఎవ్వరు కూడా కంగారు పడాల్సిన అవసరం లేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ అన్నపూర్ణ, పాములపహాడ్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సబ్బు హరికృష్ణరెడ్డి, ఉపాధ్యక్షులు మంద్ర గిరి యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల సతీష్, మాజీ అధ్యక్షులు రావు వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ యతం కళింగ రెడ్డి, మాజీ సర్పంచ్ పోలిశెట్టి ఉపేందర్, మాజీ ఎంపీటీసీ గుండెపురి లక్ష్మినర్సు, ప్రధాన కార్యదర్శి మామిడి సైదులు, మండల యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ కునుకుంట్ల సైదులు, కోశాధికారి అంబెడ్కర్, యూత్ అధ్యక్షులు కునుకుంట్ల సతీష్, యూత్ ఉపాధ్యక్షులు తీగల శ్రీకాంత్, కంకణాల వెంకటరెడ్డి, తోట చంద్రారెడ్డి, బొల్లెద్దు కర్ణాకర్, తోట శ్రీనివాస్ రెడ్డి, కునుకుంట్ల అంజయ్య, శేషగాని వెంకన్న, వర్కాల యాదగిరి, తీగల దశరథ, ముక్కామల్ల సైదులు, తోట వెంకటరెడ్డి, ముక్కామల్ల చందు, జనార్దన్, కందిమళ్ల సందీప్ రెడ్డి, సుదీప్ రెడ్డి, మాగి జాను, చింతచర్ల సతీష్, కడారి వెంకన్న, దుర్గం శోభన్, కుర్రి నవీన్, చింతచెర్ల రాకేష్, దొమ్మాటి సతీష్, గోలి పుల్లారెడ్డి, దాసరి వెంకన్న, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితమును ఆదర్శంగా తీసుకోవాలి

**పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా**

**-ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం.**



**ప్రజా స్వేచ్ఛ వనపర్తిజిల్లా ప్రతినిధి.**
డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక రేడియంట్ హై స్కూల్ లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈనాటి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉత్తమ ప్రధానోపాధ్యాయు అవార్డు గ్రహీత పలుస శంకర్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చినమహనీయుడు,విద్యావేత్త, తత్త్వవేత్త, మేధావి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు. రాష్ట్రపతిగా దేశానికి ఆయన ఎనలేని సేవ చేశారని కొనియాడారు.నేటి తరం ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పి.శంకర్ గౌడ్ అన్నారు.పాఠశాలలో పనిచేస్తున్న దాదాపు 25 మంది ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్ దేశి రాములు యాదవ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈనాటి కార్యక్రమంలో షఫీ,రాజేంద్రచారి,మునిస్వామి,రమేష్,మద్దిలేటి,కృష్ణ వేణి, నిఖిత, సుశ్రత తదితరులు పాల్గొన్నారు.

## గోపి నగర్ వినాయక మండపంలో ప్రత్యేక పూజలు చేసిన మారబోయిన రవి యాదవ్





**-ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి ప్రతినిధి**
శేరిలింగంపల్లి నియోజకవర్గం గోపినగర్ లో పలు గణేష్ మండపాలకి లచ్చగొని శ్రీకాంత్ యాదవ్ మరియు రమేష్ పిలుపు మేరకు ముఖ్య అతిథిగా మారబోయిన రవి యాదవ్ విచ్చేశారు. మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవం అంటేనే కుల మత బేధాలు లేకుండా చిన్న పెద్దా అని తేడా లేకుండా అందరూ కలిసి చేసుకునే పండగనే ఈ గణేష్ ఉత్సవం. ఏ మంచి పని మొదలుపెట్టిన ముందుగా పూజ జరిగేది గణనాథునికే అని అన్నారు. భారతదేశంలోని ప్రజలు అంతా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో అందరూ బాగుండాలని బొజ్జ గణపయ్యకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన ప్రసాదంలో మారబోయిన రవి యాదవ్ పాల్గొని దగ్గరుండి వంట వర్పు అన్నీ చూసుకొని తన చేతులతోనే వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కే ఎన్ రాములు, మల్లేష్ ముదిరాజ్, గడ్డం శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్,శ్రీశైలం యాదవ్,గంగాధర్ గౌడ్,ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నవీన్ గౌడ్, మున్నా, సాయి నందన్ ముదిరాజ్, పవన్,స్వామినాథ్, శంకర్,రమేష్,మూర్గేష్,రఘు, కుమార్, శ్రీకాంత్, శ్రీను, సాయి, పునీత, ఏశ్వంత్, పవన్, హర్ష, సాయి కిరణ్, దివ్య, పద్మ, జ్యోతి,భాగ్య, లలిత గోపి నగర్ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**-పిల్లలే ఉపాధ్యాయు లైన వేళ**

**-గురువే మార్గదర్శి : లయన్ రమాసుంధరి**



**ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి ప్రతినిధి (అశోక్)**
సర్వే పల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని మాదాపూర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో విద్యార్లథులు ఉపాధ్యాయులుగా మరి విద్యాబోధన చేశారు. యన్స్ క్లబ్ ఆఫ్ జూబ్లీ హిల్స్ ఆధ్వర్యం లో ఉపాధ్యాయులు మోహన రావు, లీలాదేవి, రాజ గోపాల్ రెడ్డి, ప్రసాద్, మాధవి, ప్రేమ్ కుమార్, నవ్య టీచర్ లను లయన్స్ రమా సుందరి, పద్మావతి, సీత,నాగేశ్వరీ, హేమ లత, పద్మావతి ఘనంగా సన్మానించారు.అనంతరం ఉపాధ్యాయ బృందానికి మధుమేహ పరీక్షలు నిర్వహించారు.కార్యక్రమాన్ని నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ జూబ్లీ హిల్స్ సభ్యులు కు ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కమ్మేసిన చెట్ల కొమ్మలతో అవస్థలు

**మోటకొండూరు**
**- సెప్టెంబర్ -ప్రజా స్వేచ్ఛ**



పచ్చని చెట్లు ..ప్రగతికి మెట్లు అని అడుగడుగునా మొక్కలు నాటారు. ఆ మొక్కలు ఏపుగా పెరిగి చెట్లుగా మారాయి. చెట్ల కొమ్మలు రోడ్డును ఆక్రమించినందున భారీ వాహనాల ప్రయాణానికి అడ్డుగా మారాయి. మోటకొండూరు మండలం లోని వర్టూరు గ్రామంలో మోటకొండూరు నుండి వర్టూర్ వెళ్ళే రోడ్డులో చెట్ల కొమ్మలు వాహనాలకు తగులుతున్నాయి. బస్సులోని ప్రయాణికులకు తగిలి ఇబ్బంది పెడుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు అడ్డుగా ఉన్న కొమ్మలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్న వితరణ





**శేరి లింగంపల్లి ప్రతినిధి (అశోక్ )**
హాఫిజ్ పెట్ డివిజన్ అంబేద్కర్ నగర్ లోని అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు వినాయక మండపం దగ్గర మహా అన్నదాన కార్యక్రమం జరిగింది అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గోపాల్, వెంకటేష్, యాదగిరి,కేశవ జ్ఞానేశ్వర్, మహేష్ కుమార్, చిట్టి బాబు,ఆనంద్ పాల్ నవీన్, ఎర్ర మహేష్, రాజు, నరేందర్, జగదీశ్వర్, సన్నీ, బన్నీ, శ్రీను,భారత్,ప్రభుదాస్,బాబీ, అశోక్,తదితరులు పాల్గొన్నారు

## బ్రూక్లిన్ గ్రామర్ హైస్కూల్లో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

**పాఠశాల విద్యార్థులకు అన్న ప్రసాదం అందించిన బుర్ర ప్రసాద్ గౌడ్**



**మెట్ పల్లి**
మెట్ పల్లి పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అనంగానే ప్రతి పల్లెలో పట్టణాల్లో యువత ఒక గ్రూపుగా ఏర్పడి మండపములు ఏర్పరచుకొని వినాయకుని ప్రతిమ ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తారు. కానీ జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణానికి చెందిన బ్రూక్లిన్ గ్రామర్ హైస్కూల్లో ప్రతి ఏటా వినాయకుని ప్రతిష్ఠించి ఘనంగా పూజలు నిర్వహిస్తారు. నవరాత్రి ఉత్సవాల భాగంగానే విద్యార్థుల అందరికీ అన్నప్రసాదనం అందించారు. ఈ సందర్భంగా బ్రూక్లిన్ గ్రామర్ హై స్కూల్ ప్రిన్సిపల్ బుర్ర ప్రసాద్ గౌడ్,జయశ్రీ, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నగుంటపల్లె లో పలు కుటుంబాలను పరామర్శించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు



**.వనపర్తి -ప్రజా స్వేచ్ఛ**
వనపర్తి మండలం చిన్న గుంటపల్లె గ్రామంలో కేశిరెడ్డి, భూపని కొండయ్య మరణించిన విషయం గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వారి కుటుంబాలను గురువారం రోజు పరామర్శించడం జరిగింది.భూపతి కొండయ్య అంత్యక్రియలకు కొంత ఆర్థిక సాయం అందజేశారు.కేశిరెడ్డి , భూపని కొండయ్య, కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.కేశిరెడ్డి, కొండయ్య లేని బాధ నుంచి కోలుకొని ధైర్యంగా ఉండాలని వారి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్ణాకర్ రెడ్డి, బద్రునాయక్,థామస్ , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయం

**డా.జి.చిన్నా రెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**





**మహబూబ్ నగర్ -ప్రజా స్వేచ్ఛ**
మహబూబ్ నగర్ పట్టణం లో పద్మావతి కాలనీ ,గ్రీన్ బెల్ట్ లో, జిల్లా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, మాజీ ఎమ్మెల్సీ జగదీశ్వర్ రెడ్డి,విగ్రహ ఆవిష్కరణ కు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుడాక్టర్.జిల్లెల.చిన్నారెడ్డి హాజరై, వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా. జి.చిన్నారెడ్డి మాట్లాడుతూజగదీశ్వర్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఉద్యమంలో చాలా చురుకుగా పాల్గొని అనేక కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహించిన ఉద్యమకారుడు జగదీశ్వర్ రెడ్డి అని అన్నారు.పాలమూరు యూనివర్సిటీ స్థాపనకై కృషి చేశారని అన్నారు. మహబూబ్ నగర్ పట్టణ అభివృద్ధికై విశేషంగా కృషి చేశారని వారి సేవలు చిరస్మరణీయం అని అన్నారు. జగదీశ్వర్ రెడ్డి అడుగుజాడల్లో నడవడం వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం వారికి ఇచ్చిన నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు , మాజీ ఎంపీ హనుమంతు రావు, ఎంపీ.మల్లు రవి, ఏఐసీసీ మెంబెర్ వంశీ చంద్ర రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యేన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ నాయకులు సంజీవ్ ముదిరాజ్, మిథున్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,అభిమానులు పాల్గొన్నారు.

## జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





**మెట్ పల్లి -ప్రజా స్వేచ్ఛ**
మెట్ పల్లి పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో గురువారం ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి స్వయం ప్రతి పత్తి దినోత్సవంను జరుపుకున్నారు.అనంతరం సమావేశంను ఏర్పరచుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కెనరా బ్యాంక్ మేనేజర్ గట్ల రోహిత్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ హన్మండ్లు యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజం నిర్మించాలంటే కేవలం ఉపాధ్యాయుల వల్లే సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా కరస్పాండంట్ ఇల్లేందుల శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని వృతులకు మూలదారం ఉపాధ్యాయ వృత్తి అని కొనియాడారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను అభినందించారు.అనంతరం అధ్యాపకులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట్,వైస్ ప్రిన్సిపాల్ రాజు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడుగా గుర్రాల సుధాకర్



**మెట్ పల్లి -ప్రజా స్వేచ్ఛ**
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో పట్టణానికి చెందిన గుర్రాల సుధాకర్ ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డును అందుకున్నారు.మల్లాపూర్ మండలం ఫ్యాక్టరీ చిట్టాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్, గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గుర్రాల సుధాకర్ కు మండల వనరుల కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాధికారి కే. దామోదర్ రెడ్డి సన్మానించి అవార్డును అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా సుధాకర్ అవార్డును అందుకోవడం పట్ల మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల 1992 1993 పదవతరగతి విద్యార్థులు అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ సంబరాలు జరుపుకున్నారు.

# బిజినెస్

## జీఎస్టీ సంస్కరణలు.. లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిశాయి. జీఎస్టీ శ్లాబ్‌లను మారుతూ జీఎస్టీ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో మార్కెట్లు లాభాల్లో కొనసాగాయి. ప్రస్తుతం ఉన్న జీఎస్టీ నాలుగు శ్లాబ్‌ల స్థానంలో ఇకపై రెండు మాత్రమే ఉండనున్నాయి. ఈ నెల 22 నుంచి అమలులోకి రానున్నాయి. ప్రస్తుతం ఉన్న 12శాతం, 28శాతం శ్లాబ్‌లను జీఎస్టీ కౌన్సిల్ తొలగించింది. ఈ క్రమంలో ప్రపంచ మార్కెట్లలోని సానుకూల పవనాలు, జీఎస్టీ సంస్కరణలతో మార్కెట్లు భారీ లాభాల్లో ప్రారంభమయ్యాయి. మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో భారీగా అమ్మకాలు జరగడంతో మార్కెట్లు స్వల్ప లాభాల్లో ముగిశాయి. క్రితం సెషన్‌లో పోలిస్తే సెన్సెక్స్ 81,456.67 పాయింట్ల లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,456.67 పాయింట్ల గరిష్టానికి చేరిన సెన్సెక్స్.. 80,608.94 పాయింట్ల కనిష్టానికి చేరింది. చివరకు 150.30 పాయింట్ల లాభంతో 80,718.01 వద్ద ముగిసింది. నిఫ్టీ 19.25



పాయింట్లు పెరిగి 24,734.30 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.6 శాతం పతనమయ్యాయి. నిఫ్టీలో ఎంఅండ్ఎం, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, అపోలో హాస్పిటల్స్, నెస్లే లాభాల్లో కొనసాగగా.. హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, టాటా కన్స్యూమర్, విప్రో, భారత్ ఎలక్ట్రానిక్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ నష్టపోయాయి. ఆటో ఇండెక్స్ దాదాపు 1శాతం, ఎఫ్‌సీఎంజీ ఇండెక్స్ 0.3 శాతం, ఐటీ, మీడియా, మెటల్, ఆయిల్, గ్యాస్, రియాల్టీ, పవర్, పీఎస్‌యూ బ్యాంక్ 0.5 నుంచి ఒకశాతం వరకు పతనమయ్యాయి. బ్రిటానియా, బాటా ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐషర్ మోటార్స్, టీవీఎస్ మోటార్ జీఎస్టీ పన్ను కోతల తర్వాత ఒకటి నుంచి ఆరుశాతం వరకు పెరిగాయి. జీఎస్టీ 12శాతం నుంచి 5శాతానికి తగ్గింపుతో బికాజీ, ప్రతాప్ స్నాక్స్ షేర్లు 3శాతం పెరిగాయి. పన్నును 28 శాతం నుంచి 40 శాతానికి పెంచడంతో డెల్టా కార్ప్ షేర్లు 8శాతం పడిపోయాయి. బీఎస్ఇలో దాదాపు 140 స్టాక్‌లు 52 వారాల గరిష్టానికి చేరాయి. ఎం అండ్ ఎం, జైడస్ వెల్నెస్, మహారాష్ట్ర స్కూటర్స్, ముత్తూట్ ఫైనాన్స్, నువోకో విస్టాస్, కమ్మిన్స్ ఇండియా, ఐషర్ మోటార్స్, నైకా, టీవీఎస్ మోటార్, లెమన్ ట్రీ హోటల్స్, మారికో, ఎల్ అండ్ టీ ఫైనాన్స్, దాల్మియా భారత్, ఎంఆర్ఎఫ్, అల్ట్రాటెక్ సిమెంట్, ఇండియా సిమెంట్స్, మారుతి సుజుకి, పేటీఎం ఉన్నాయి. యుఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి 14 పైసలు తగ్గి 88.16 వద్ద ముగిసింది.

## భగ్గుమన్న బంగారం.. సరికొత్త రికార్డు స్థాయికి పుత్తడి ధర



బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. వరుసగా ఎనిమిదో రోజూ పెరగడంతో పుత్తడి ధర సరికొత్త రికార్డు స్థాయికి చేరాయి. రూపాయి బలహీన పడటం, అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల నడుమ 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.380 పెరిగి రూ.1,07,550కు చేరిందని ఇండియా బుల్లియన్స్ అసోసియేషన్ తెలిపింది. బుధవారం తులం ధర రూ.1,07,070గా ఉన్నది. బంగారం ధరలు వరుసగా పెరుగడం ఇది ఎనిమిదో సారి. 22 క్యారెట్ల పసిడి ధర సైతం రూ.1000 పెరిగి తులానికి రూ.1,06,200 పెరిగింది. ఇక వెండి ధర కిలోకు రూ.1,26,100 వద్ద స్థిరంగా ఉన్నది. అంతర్జాతీయ మార్కెట్లలో స్పాట్ గోల్డ్ ఔన్సుకు ఆల్ టైమ్ హై 3,547.09 డాలర్లకు చేరింది. గతేడాది ఆగస్టు 31 పుత్తడి ధర అత్యధికంగా రూ.1,03,910కు చేరింది. అనంతరం నవంబర్ 15 నాటికి రూ.74,240కు తగ్గింది. ఆ తర్వాత క్రమంగా పెరుగుతూ.. రూ.లక్ష 7 వేలు దాటి సరికొత్త రికార్డు వైపు పరుగులు పెడుతున్నది. ఇక కిలో వెండి రూ.1,25,520గా ఉన్నది. శుక్రవారం అది మరింత పెరిగి రూ.1,25,735కు చేరుతుందని ఇండియా బులియన్ అసోసియేషన్ వెల్లడించింది.

**బంగారం ధర ఏ నగంలో ఎంతంటే..**

ఢిల్లీ- రూ.1,07,170
ముంబై- రూ.1,07,350
బెంగళూరు- రూ.1,07,440
కోల్‌కతా- రూ.1,07,210
చెన్నై- రూ.1,07,670

## మారుతి సరికొత్త 'విక్టోరిస్'


న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3

కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ..దేశీయ మార్కెట్లోకి సరికొత్త విక్టోరిస్ మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. మధ్యస్థాయి ఎస్‌యూవీ సెగ్మెంట్‌ను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ నయా మాడల్‌ను ప్రవేశపెట్టినట్టు కంపెనీ ఎండీ, సీఈవో హిసాచీ టకెచి తెలిపారు. ప్రస్తుతం సంస్థ ఫ్రాంక్స్, బ్రెజ్జా, జిమ్నీ, గ్రాండ్ విటారా మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్న విషయం తెలిసిందే. గడిచిన నాలుగేండ్ల కాలంలో కంపెనీ మొత్తం విక్రయాల్లో ఎస్‌యూవీ వాటా మూడింతలు పెరిగి 8.9 శాతం నుంచి 28 శాతానికి ఎగబాకిందన్నారు. ఈ నేపథ్యంలో ఎంట్రీ-ఎస్‌యూవీని ప్రవేశపెట్టినట్టు చెప్పారు. హ్యుందాయ్ క్రెటా, కియా సెల్టోస్, హోండా ఎలివేట్‌లకు పోటీగా సంస్థ ఈ నూతన మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ కారు ధర సంస్థ వెల్లడించలేదు. అయినప్పటికీ ఈ కారును తీర్చిదిద్దడానికి రూ.1,240 కోట్ల మేర పెట్టుబడి పెటినట్టు ప్రకటించింది.



## అత్యాచారం కేసులో ట్విస్ట్.. ఊపిరిపీల్చుకున్న పాకిస్థాన్ క్రికెటర్..

అత్యాచారం కేసులో అరెస్ట్ అయిన పాకిస్థాన్ క్రికెటర్ హైదర్ అలీ కు ఊరట లభించింది. సరైన సాక్ష్యాధారాలు లభించనందున అతడిని నిర్దోషిగా పరిగణించింది కోర్టు. లండన్‌లోని గ్రేటర్ మాంచెస్టర్ పోలీసులు అతడిపై నమోదైన కేసును కొట్టివేశారు. దాంతో.. ఊచలు లెక్కపట్టాల్సిన ఈ యువ కెరటం 'హమ్మయ్య బతికిపోయాను' అని ఊపిరిపీల్చుకున్నాడు. అత్యాచారం కేసు కారణంగా నిషేధానికి గురైన ఈ యంగ్ స్టార్ తిరిగి జట్టులోకి వచ్చే అవకాశముంది.అసలేం జరిగిందంటే.. లండన్‌లో ఒక మహిళ హైదర్ అలీ తనపై అత్యాచారం చేశాడంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తామిద్దరం జూలై 23న మాంచెస్టర్‌లోని ఒక హోటల్‌లో కలిశామని.. అక్కడే అలీ తనను రేప్ చేశాడని చెప్పింది. ఆగస్టు 1న ఆమె పోలీసులకు కంప్లైంట్ ఇచ్చింది. అయితే.. పాక్ క్రికెటర్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం బయటపడింది. తనకు ఆ మహిళ



స్నేహితురాలు మాత్రమే అని పోలీసులకు తెలిపాడు హైదర్ అలీ. అంతేకాదు దర్యాప్తు ఆసాంతం అతడు పోలీసులకు పూర్తిగా సహకరించాడు. దాంతో.. ఈ యంగ్ ప్లేయర్‌ను బెయిల్‌పై విడుదల చేసింది కోర్టు. విచారణ జరిపిన తర్వాత సదరు మహిళపనై అలీ అత్యాచారానికి పాల్పడ్డాడు అనడానికి తగిన ఆధారాలు లభించలేదని పోలీసులకు కోర్టుకు తెలిపారు. దాంతో.. అతడిని నిర్దోషిగా ప్రకటించారు న్యాయమూర్తి. హైదర్ ఇప్పటివరకూ పాక్ తరఫున రెండు వన్డేలు, 35 టీ20లు ఆడాడు. పాకిస్తాన్ సూపర్ లీగ్ 2020 సీజన్‌లో ఈ యంగ్‌స్టర్ 157 స్ట్రయిక్ రేటుతో 239 రన్స్ సాధించాడు.

**ఆగస్టు 4న అరెస్ట్**

ఇంగ్లండ్ పర్యటనలో ఉండగా అత్యాచారం కేసులో హైదర్ అలీని ఆగస్టు 4న పోలీసులు అరెస్ట్ చేశారు. మాంచెస్టర్ నగరంలోని పోలీసులు బెకెన్‌హమ్ ప్రాంతంలోని మైదానంలో ఉన్న అతడిని అదుపులోకి తీసుకున్నారు. పాక్ ఏ టీమ్ షాహీన్ స్క్వాడ్‌లో ఒకడైన హైదర్‌ను విచారించిన తర్వాత అతడు బెయిల్ మీద విడుదలయ్యాడు. అయితే.. కేసులో ఇరుక్కున్న హైదర్‌పై పాకిస్తాన్ బోర్డు వేటు వేసింది. అతడి స్థానంలో మహమ్మద్ ఫయిక్‌ను ఎంపిక చేశారు సెలెక్టర్లు.

## మూడు ఫార్మాట్లకూ వీడ్కోలు పలికిన వెటరన్ స్పిన్నర్.. 25 ఏళ్ల కెరీర్ సాగిందిలా..!

భారత వెటరన్ స్పిన్నర్ అమిత్ మిశ్రా క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఒకానొక దశలో తన స్పిన్ మ్యాజిక్‌తో టీమిండియా ప్రధాన అస్త్రంగా మారిన మిశ్రా అన్ని ఫార్మాట్ల నుంచి వైదొలుగుతున్నట్టు వెల్లడించాడు. 25 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌కు మంగళం పాడుతున్నట్టు గురువారం ప్రకటించాడీ స్పిన్ దిగ్గజం. అయితే.. ఇండియన్ ప్రీమియర్ లీగ్, దేశవాళీ క్రికెట్‌లో మాత్రం కొనసాగుతానని 42 ఏళ్ల మిశ్రా తెలిపాడు.అంతర్జాతీయ క్రికెట్‌లో 25 ఏళ్ల అనుభవం కలిగిన నేను ఈరోజుతో వీడ్కోలు పలకుతున్నాను. నా మొదటి ప్రేమ, తొలి గురువు, నాకెంతో సంతోషాన్నిచ్చే ఆటకు రిటైర్మెంట్ చెబుతున్నాను. ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో భావోద్వేగాలు, గర్వపడిన క్షణాలు, బాధపడిన సందర్భాలు, నేర్చుకున్న విషయాలు చాలానే ఉన్నాయి. నాకు అవకాశం కల్పించినందుకు బీసీసీఐకి, హర్యానా క్రికెట్‌కు ధన్యవాదాలు. నాకు ప్రతి అడుగులో ఎంతగానో సహకరించిన కోచ్‌లు,



సహాయక సిబ్బంది.. మరీ ముఖ్యంగా అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా' అని మిశ్రా పేర్కొన్నాడు.దేశవాళీలో అద్భుత ప్రదర్శనతో సెలెక్టర్ల దృష్టిలో పడిన మిశ్రా 2003లో తొలి వన్డే ఆడాడు. అయితే.. .. 2017లో చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. ఆ త ర్వాత నుంచి అవకాశాల కోసం ఎదురుచూసినా సెలెక్టర్ల నుంచి పిలుపు రాలేదు. దాంతో.. ఐపీఎల్, దేశవాళీ క్రికెట్‌లో కనిపిస్తున్న మిశ్రా ఇక రిటైర్మెంట్ సమయం వచ్చేసిందని భావించాడు. సీనియర్లు అశ్విన్, ఛతేశ్వర్ పూజారాలు అన్ని ఫార్మట్ల నుంచి తప్పుకున్నందున తాను కూడా అల్విదా చెప్పాలని నిర్ణయించుకున్నాడు.భారత జట్టు తరఫున 22 టెస్టులు, 36 వన్డేలు, 10 టీ20లు ఆడాడీ లెగ్ స్పిన్నర్. మూడు ఫార్మాట్లలో కలిపి 156 వికెట్లు పడగొట్టాడు. 2008లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన మిశ్రా తొలి మ్యాచ్‌లోపే 5 వికెట్లతో మెరిశాడు.

**ఒకటి కాదు మూడు హ్యాట్రిక్స్**

ఐపీఎల్ విషయానికొస్తే.. ఈ మెగా టోర్నీ ప్రధాన స్పిన్నర్లలో మిశ్రా ఒకడు. ఏకంగా మూడు హ్యాట్రిక్స్‌తో చరిత్ర సృష్టించాడు. ఢిల్లీ డేర్‌డెవిల్స్ తరఫున 2008లో, దక్కన్ ఛార్జర్స్ ప్లేయర్‌గా 2011లో, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాడిగా 2013లో హ్యాట్రిక్ తీశాడు మిశ్రా. మిస్టరీ బౌలర్‌గా ముద్ర పడిన అతడు162 మ్యాచుల్లో 174 వికెట్లు తీసి అరదహో అనిపించాడు.17వ సీజన్‌లో ఈ మిస్టరీ స్పిన్నర్ లక్నో సూపర్ జెయింట్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు.

# స్పోర్ట్స్

## రెండోసారి ఆసియా కప్ బరిలో.. వసీం సారథిగా యూఏఈ స్క్వాడ్..!





ఆసియా కప్ కోసం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ బోర్డు పటిష్టమైన స్క్వాడ్‌ను ప్రకటించింది. ముహమ్మద్ వసీం సారథిగా 17 మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేసింది. ముక్కోణపు సిరీస్‌కు తీసుకున్న క్రికెటర్లలో చాలామందికి మెగా టోర్నీ బెర్తు దక్కింది. అలానే సీనియర్లు మతిఉల్లాహ్ ఖాన్, లెఫ్టార్మ్ స్పిన్నర్ సిమర్జిత్ సింగ్‌లు స్క్వాడ్‌లో చోటు సంపాదించారు. వికెట్ కీపర్ ఆర్యన్ష్ శర్మకు బ్యాకప్‌గా రాహుల్ చోప్రాను తీసుకున్నారు సెలెక్టర్లు.యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ మొదలవ్వనుంది. సొంత గడ్డపై జరుగుతున్న ఈ మెగా టోర్నీలో ఆతిథ్య జట్టు గ్రూప్ ఏ లో ఉంది. లీగ్ దశ తొలిపోరులో భాగంగా సెప్టెంబర్ 10న భారత జట్టుతో ముహమ్మద్ వసీం సేన తలపడనుంది. సెప్టెంబర్ 15న ఒమన్‌ను, సెప్టెంబర్ 19న పాకిస్థాన్‌ను యూఈఏ ఢీకొట్టనుంది.ఈ ఏడాది మార్చిలో బంగ్లాదేశ్‌కు షాకిచ్చి పొట్టి సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకున్న వసీం బృందం స్వదేశంలో సంచలన విజయాలతో చెలరేగాలనే కసితో ఉంది. విధ్వంసక హిట్టర్ అయిన కెప్టెన్ వసీం, టాపార్డర్ రాణిస్తే ఈ పసికూన సూపర్ 4 కు చేరినా ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదు అంటున్నారు విశ్లేషకులు. యూఏఈ స్క్వాడ్ : ముహమ్మద్ వసీం(కెప్టెన్), అలీసాన్ షరాఫు, ఆర్యన్ష్ శర్మ(వికెట్ కీపర్), అసిఫ్ ఖాన్, ధ్రువ్ పరాషర్, ఎథాన్ డిసౌజా, హైదర్ అలీ, హర్షిత్ కౌశిక్, జునైద్ సిద్దిఖీ, మతిఉల్లాహ్ ఖాన్, ముహమ్మద్ ఫారూఖ్, ముహమ్మద్ జవదుల్లా, ముహమ్మద్ జొహైబ్, రాహుల్ చోప్రా (వికెట్ కపర్), రొషిద్ ఖాన్, సిమర్జిత్ సింగ్, సఘిర్ ఖాన్.




# అల్లరి నరేష్ ‘ఆల్కహాల్’ టీజర్ రిలీజ్

అల్లరి నరేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఆల్కహాల్. ఈ సినిమాకు మెహర్ రాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్టైనమెంట్స్, శ్రీకర స్టూడీయోస్, ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌లపై నాగవంశీ, త్రివిక్రమ్ భార్య సాయి సౌజన్య సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుగుతుంది. అయితే తాజాగా ఈ మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. మందు తాగాని వ్యక్తితో బలవంతంగా మందు తాగిపిస్తే.. ఆ తర్వాత జరిగిన పరిణామలు ఏంటి అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుంది. కామెడియన్ సత్యతో పాటు రుహాని శర్మ, నిహారిక ఎన్‌ఎమ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# నెట్‌ఫ్లిక్స్‌లో శ్రద్ధా శ్రీనాథ్ కొత్త వెబ్ సిరీస్.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!

శ్రద్ధా శ్రీనాథ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్ ది గేమ్: యూ నెవర్ ప్లే అలోన్ . ఈ సిరీస్‌కు రాజేష్ ఎం. సెల్వా దర్శకత్వం వహిస్తుండగా.. సంతోష్ ప్రతాప్, చాందిని, శ్యామ హరిణి, బాలా హసన్, సుభాష్ సెల్వం, వివియా సంత, ధీరజ్, మరియు హేమ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అప్లాజ్ ఎంటర్టైన్‌మెంట్ నిర్మిస్తుంది. తాజాగా ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ తేదీని చిత్రబృందం ప్రకటించింది. ఈ వెబ్ సిరీస్ అక్టోబర్ 2, 2025 నుంచి తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది.ఈ సిరీస్ ఒక గేమ్ డెవలపర్ జీవితం చుట్టూ తిరుగుతుంది. శ్రద్ధా శ్రీనాథ్ పోషించిన ఈ పాత్ర తనపై జరిగిన ఒక సామూహిక దాడి వెనుక ఉన్నవారిని కనిపెట్టడానికి ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలో ఆమెకు డిజిటల్ ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్లను, రహస్యాలను ఈ థ్రిల్లర్ సిరీస్ చూపిస్తుంది. ఈ సిరీస్ థ్రిల్లర్‌గా మాత్రమే కాకుండా, మనం నివసించే డిజిటల్ ప్రపంచం, రహస్యాలు, మరియు మారుతున్న సంబంధాలను కూడా ప్రతిబింబిస్తుంది.

# హీరోయిన్ కాకుంటే రాశీ ఖన్నా ఏమయ్యేదో తెలుసా..

## అదే తన డ్రీమ్ అట..!

ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలుగుతున్నరాశీ ఖన్నాకి సంబంధించిన ఆసక్తికర విషయం నెట్టింట వైరల్ అవుతుంది. నటన అనేది తన గోల్ కాదని, ఐఏఎస్ ఆఫీసర్ కావాలని ఎన్నో కలలు కన్నానని చెప్పుకొచ్చింది. చదువులో ఎప్పుడూ ముందు వరుసలో నిలిచిన ఈ ఢిల్లీ అమ్మాయి, జీవితంలో టర్నింగ్ పాయింట్స్ గురించి ఊహించలేదు. 1990 నవంబర్ 30న ఢిల్లీలో జన్మించిన రాశి ఖన్నా, చిన్నప్పటి నుంచే పాఠశాలలో టాపర్‌గా నిలిచేది. ఢిల్లీ యూనివర్సిటీలో ఇంగ్లీష్ లిటరేచర్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసింది. డిగ్రీ చదువుతున్న సమయంలోనే కొంతకాలం అడ్వర్టైజ్మెంట్ ఏజెన్సీ కోసం కాపీ రైటింగ్ కూడా చేసింది. అదే సమయంలో ఐఏఎస్ కావాలన్న స్వప్నాన్ని గుండెల్లో పెట్టుకుని ముందుకు సాగింది. కానీ జీవితంలో ఊహించని మలుపులతో నటన వైపు వచ్చేసింది.డిగ్రీ చదువుతున్న సమయంలోనే మోడలింగ్ అవకాశాలు వచ్చిన రాశి, తక్కువ సమయంలోనే వెండితెరపై అడుగుపెట్టింది. 2013లో సుజిత్ సర్కార్ దర్శకత్వంలో వచ్చిన ‘మద్రాస్ కేఫ్’ ద్వారా బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇందులో జాన్ అబ్రహం భార్యగా నటించిన ఈమెను ప్రేక్షకులు గుర్తుపెట్టుకున్నారు. 2014లో నాగశౌర్యతో కలిసి నటించిన ‘ఊహలు గుసగుసలాడే’ చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది రాశి ఖన్నా. ఆ తర్వాత ‘మనమ్’, ‘తొలిప్రేమ’, ‘వెంకీ మామ’, ‘ప్రతిరోజూ పండగే’, ‘సర్దార్’, ‘థాంక్యూ’ వంటి చిత్రాల్లో నటించి క్లాస్ అండ్ మాస్ ప్రేక్షకుల మన్ననలు పొందింది. ఐఏఎస్ ఆఫీసర్ అవ్వాలన్న కలను పక్కన పెట్టి, ఇప్పుడు ఒక్కో చిత్రానికి కోటికి పైగా పారితోషికం తీసుకుంటున్న రాశి ఖన్నా, తమిళ్, హిందీ ఇండస్ట్రీలలో కూడా తన స్థానాన్ని కల్పించుకుంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో కలిసి ‘ఉస్తాద్ భగత్ సింగ్’ చిత్రంలో నటిస్తోంది. ఇటీవల పవన్ బర్త్‌డే సందర్భంగా షూటింగ్ సెట్స్‌లో నుంచి ఒక ఫోటో లీక్ చేసి ఫ్యాన్స్‌కి మంచి కిక్ ఇచ్చింది. మొత్తానికి రాశీ ఖన్నా డ్రీమ్ గోల్ చాలా పెద్దదే అని తెలుసుకొని ఫ్యాన్స్ అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.



# అందాలతో ఆగం చేస్తున్న అనన్య..

## గ్లామర్ సెగలు తట్టుకోవడం కష్టమే!

అందాల చిన్నది తెలుగు బ్యూటీ అనన్య నాగళ్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ఈ అమ్మడు ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ, తన గ్లామర్‌తో నెట్టింట సెగలు పుట్టిస్తుంటుంది. తాజాగా మరోసారి తన అందంతో కుర్రకారుకు బాణాలు విసిరింది.మల్లేశం సినిమాతో తెలుగు వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ, మొదటి సినిమాతోనే తన అందం, నటనతో ప్రతి ఒక్కరి మనసు దోచుకుంది. దీంతో ఈ అమ్మడుకు మంచి గుర్తింపు లభించింది. ఇక ఈ మూవీ తర్వాత ఏకంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాలోనే ఛాన్స్ కొట్టేసింది ఈ ముద్దుగుమ్మ.పవన్ కళ్యాణ్ వకీల్ సాబ్ సినిమాలో ఛాన్స్ కొట్టేసి, అందులో ఓ అమాయకపు అమ్మాయి పాత్రలో నటించి, తన నటనతో ఎంతో మదిని ఆకట్టుకుంది. ఏ మూవీతో రానీ క్రేజ్ ఈ అమ్మడుకు వకీల్ సాబ్‌తో వచ్చిందని చెప్పవచ్చు. ఇక ఈ మూవీ తర్వాత అనన్య లైఫ్ టర్న్ అయ్యిందనే చెప్పాలి.ఈ మూవీ తర్వాత వరసగా ఆఫర్స్ అందుకుంటూ దూసుకెళ్తుంది. ప్రస్తుతం ఈ చిన్నది పలు సినిమాల్లో నటిస్తున్నట్లు సమాచారం. ఇక సినిమాల విషయం ఎలా ఉన్నా, ఈ బ్యూటీ మాత్రం సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్‌గా ఉంటుంది.వరస ఫొటో షూట్ తో కుర్రకారు మనసు దోచేస్తుంది.తాజాగా ఈ ముద్దుగుమ్మ తన ఇన్ స్టాలో క్రేజీ ఫొటోస్ షేర్ చేసింది. అందులో ఈ చిన్నది, బ్రౌన్ టాప్, బ్లాక్ జీన్స్ ధరించి అదిరిపోయే స్టిల్స్ ఇచ్చింది. చెట్ల మధ్య క్యూట్ ఎక్స్ ప్రెషన్స్ ఉన్న ఈ ఫొటోస్ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటున్నాయి.






# ఓటీటీలోకి రజనీకాంత్ ‘కూలీ’.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!

సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటించిన కూలీ చిత్రం తాజాగా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా సెప్టెంబర్ 11 నుంచి తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాకు లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించగా.. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మించాడు. ఈ చిత్రంలో నాగార్జున, ఆమిర్ ఖాన్, ఉపేంద్ర, సత్యరాజ్, శృతిహాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం దాదాపు రూ.600 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది.ఈసినిమా కథ విషయానికి వస్తే.. సైమన్(అక్కినేని నాగార్జున) పేరు మోసిన స్మగ్లర్. ఓ షిప్‌యార్డ్‌ని అడ్డాగా చేసుకొని తన కార్యకలాపాలు కొనసాగిస్తుంటాడు. స్మగ్లగూడ్స్, బంగారం ఇల్లీగల్‌గా ఎగుమతీ, దిగుమతులు అతని వృత్తి. అతని అనుంగు అనుచరుడు దయాళ్(సౌబిన్ షాహిర్). సైమన్ ఇల్లీగల్ యాక్టివిటీస్ అన్నీ ఇతని కనుసన్నల్లోనే జరుగుతుంటాయి. మహాక్రూరుడు. ఇదిలావుంటే.. మరణించిన జంతువుల క్రిమేషన్ కోసం రాజశేఖర్(సత్యరాజ్) ఓ ఎలక్ట్రిక్ ఛైర్‌ని తయారు చేస్తాడు. ఇలాంటి ఛైర్ కారణంగా మంచితోపాటు చెడు కూడా జరిగే అవకాశం ఉందంటూ ప్రభుత్వ ప్రతినిధులు అభిప్రాయపడతారు. దాంతో ఆ ఛైర్‌ని మార్కెట్‌లోకి తెచ్చేందుకు గవర్నమెంట్ పర్మిషన్ రాదు. తన శ్రమంతా వృధా అయిపోతుందనుకొని రాజశేఖర్ బాధ పడుతున్న సమయంలో అతనికి సైమన్ నుంచి కబురు వస్తుంది. తాను చంపిన శవాలను బూడిద చేసేందుకు ఆ ఛైర్ కావాలంటాడు సైమన్. సహకరించపోతే కూతుళ్లను చంపుతానని బెదిరిస్తాడు. దాంతో కుటుంబం కోసం తప్పక సైమన్‌తో చేయి కలుపుతాడు రాజశేఖర్. సైమన్ చంపిన శవాలను ఆ కుర్చీ సహాయంతో బూడిద చేస్తుంటాడు. తన కుమార్తె ప్రీతి(శ్రుతిహాసన్) రాజశేఖర్‌కు ఈ విషయంలో సహాయం చేస్తుంటుంది. ఇదిలావుంటే.. ఉన్నట్టుండి రాజశేఖర్ మరణిస్తాడు. ఆ మరణవార్త విన్న రాజశేఖర్ ప్రాణస్నేహితుడు దేవా(రజనీకాంత్) షాక్ అవుతాడు. రాజశేఖర్‌ది సహజ మరణం కాదని, అతన్ని కొట్టి చంపారని దేవాకు తెలుస్తుంది. అంతేకాక, రాజశేఖర్ కుమార్తెలు ముగ్గురూ కూడా ప్రమాదంలో ఉన్నారని దేవాకు తెలుస్తుంది. దాంతో తన స్నేహితుడి పిల్లలకు దేవా అండగా నిలుస్తాడు. అసలు రాజశేఖర్‌ని చంపిందెవరు? రాజశేఖర్ పిల్లల్ని దేవా ఎలా కాపాడాడు? అసలు ఈ దేవా ఎవరు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492